


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 130 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ గురువారం 15 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 130 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA THU 15 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur










సంక్రాంతి పండుగ సందర్భంగా పత్రిక కార్యాలయానికి నేడు ,రేపు సెలవు. కావున పత్రిక వెలువడదు.. తిరిగి పునర్దర్శనం ఆదివారం.

# ఏపీలో కోడి పందాల జోరు

- జాతరను తలపిస్తున్న కోడిపందేలు
- సినిమా సెట్‌లను తలపించేలా కోడిపందేల బరులు
- అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న పందెం రాయుళ్లు, కోడి పందేలతో పాటు యథేచ్ఛగా సాగుతున్న గుండాట, కోతముక్కల ఆటలు
- లక్షల్లో చేతులు మారుతున్న నగదు
- పశ్చిమ గోదావరి జిల్లాలో ఏపీ డిప్యూటీ స్పీకర్ సహా పలు నేతల సందడి
- పందెం రాయుళ్లు, ప్రేక్షకులతో పలు జిల్లాల్లో కోలాహలం
- కోడి పందాలు వీక్షించేందుకు తెలంగాణ నుంచి వచ్చిన జనం



**అమరావతి**

రాష్ట్రవ్యాప్తంగా సంక్రాంతి సందడి మొదలైంది. ముఖ్యంగా ఉభయ గోదావరి, కృష్ణాజిల్లాలో కోడిపందేల జాతర మొదలైంది. గెలుపు నీదా నాదా అంటూ కోళ్లు కత్తులు దూసుకున్నాయి. నిర్వాహకులు సినిమా సెట్‌లను తలపించేలా పందెం రాయుళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. వేలల్లో పందేలు కాస్తున్నారు. కోడిపందేలకు తోడూ గుండాట, కోతముక్కల ఆటలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. కాయ్ రాజా కాయ్ అంటూ పందేల నిర్వాహకుల పిలుపులతో బరులు కిక్కిరిసిపోయాయి. పందెం రాయుళ్లు కోడిపందేలు, గుండాట బోర్డుల చుట్టూ మూగిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో సంక్రాంతి వేడుకల్లో కోడిపందాలదే ప్రధాన సందడని చెప్పడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు పలుచోట్ల ఏటా సంక్రాంతి పండుగకు కోడిపందాలు నిర్వహిస్తుంటారు. ఈ పందాలను చూడడానికి తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల నుంచి జనం వస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. ఈసారి పశ్చిమ గోదావరి జిల్లాలో నిర్వహించిన కోడి పందాలలో ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావులతో పాటు హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి పాల్గొని సందడి చేశారు. జిల్లాలోని కాళ్ల మండలం పెదఅమిరంలో జరిగిన ఈ పోటీలలో పాల్గొన్న నేతలు.. పందెం కోళ్లతో ఫొటోలకు ఫోజులిచ్చారు. తూర్పు గోదావరి, - మిగతా 2లో

## మమతా బెనర్జీకి ఎదురుదెబ్బ..



- ఈడీకి వ్యతిరేక పిటిషన్ కొట్టివేత..
- ఇటీవలే ఐ-ప్యాక్ సంస్థపై ఈడీ జరిపిన దాడుల్ని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అడ్డుకున్నారు
- మమత బెనర్జీ కీలక డాక్యుమెంట్లు తీసుకెళ్లి, నేరానికి పాల్పడ్డారని ఆరోపించింది

వివరాలు 2లో..

## ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నా

- తెలంగాణలో ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్!
- ఇది పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడి అని వ్యాఖ్య
- అర్ధరాత్రి తలుపులు పగలగొట్టి అరెస్ట్ చేయడం దారుణమన్న జగన్
- అరెస్ట్ అయిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవించాలని ప్రభుత్వానికి హితవు



తెలంగాణలో ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్‌ను వైసీనీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. ఈ చర్య పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. పండుగ సమయంలో అర్ధరాత్రి పూట ఇళ్ల తలుపులు బద్దలుకొట్టి, ఎలాంటి చట్టపరమైన ప్రక్రియను పాటించకుండా, కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా జర్నలిస్టులను అరెస్ట్ చేయడం

వివరాలు 2లో..

# హరిత ఇంధన ఉత్పత్తికి గ్రీన్‌సిగ్నల్

- రూ.10,760 కోట్లు పెట్టుబడి
- రూ.10,760 కోట్ల పెట్టుబడితో కాకినాడలో హరిత అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటు
- తొలిదశలో ఏడాదికి టన్ను ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్
- కాకినాడ వాకలపూడిలో రూ.10 వేల కోట్లతో ప్లాంటు



**అమరావతి**

కాకినాడలో మరో భారీ పరిశ్రమ రాబోతోంది. గ్రీన్‌కో గ్రూప్‌నకు చెందిన ఏఎం గ్రీన్ అమ్మోనియా సంస్థ హరిత ఇంధన ఉత్పత్తికి ఏర్పాట్లు చేస్తోంది. వాకలపూడి సమీపంలో మూతపడి ఉన్న నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ (ఎన్ఎఫ్‌సీఎల్) ప్లాంట్ భూములను 2024లో కొనుగోలు చేసింది. ఈ ప్రాంతంలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయనుంది. జర్మనీకి చెందిన యూనిపర్ గ్లోబల్ కమోడిటీస్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. ఈ నెల 17న సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా దీనికి శంకుస్థాపన జరిగే అవకాశముందని అధికార వర్గాలు తెలిపాయి. ఏఎం గ్రీన్ దాదాపు రూ.10,760 కోట్ల పెట్టుబడితో - మిగతా 2లో



## పోర్టు, ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారుతున్నాయి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- కోటబొమ్మాళిలో సంక్రాంతి సంబరాలు
- తెలుగు జాతికి అతి పెద్ద పండగ సంక్రాంతి పండగ

**శ్రీకాకుళం**

"సంక్రాంతి పండగ అంటే ప్రతి ఒక్కరూ సొంత గ్రామానికి రావడానికి ప్రయత్నం చేస్తారు. మన సంస్కృతిలో సంక్రాంతి పండుగ ఎంతో కీలకం. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొత్త ఒరవడికి శ్రీకారం దిద్దారు. ఆయన పుట్టినటువంటి సొంత గ్రామానికి వెళ్లి రెండు మూడు రోజుల పాటూ అక్కడే ఉండి సంక్రాంతి - మిగతా 2లో



## తక్షణమే ఇరాన్‌ను వీడండి

- భారతీయులకు రాయబార కార్యాలయం కీలక సూచనలు
- ఇరాన్‌లో తీవ్ర ఉద్రిక్తంగా మారిన పరిస్థితులు
- కీలక ఆదేశాలు జారీ చేసిన భారత రాయబార కార్యాలయం
- అందుబాటులో ఉన్న రవాణా మార్గాల ద్వారా ఇరాన్‌ను వీడాలని సూచన

వివరాలు 2లో..



## 40 ఏళ్లుగా ఉగ్రవాదంపై కెనడాకు చెబుతున్నాం.. కానీ!

- భారత రాయబారి విమర్శలు
- ఉగ్రవాదాన్ని అరికట్టడంలో 40 ఏళ్లుగా విఫలమవుతున్నారని ఆగ్రహం
- భారత్ వ్యతిరేక కుట్రలకు ఒట్టావా కేంద్రంగా మారుతోందని ఆరోపణ
- భారత్‌ను ఆధారాలు అడుగుతున్న కెనడా, తాను మాత్రం ఆధారాలు చూపించడం లేదని విమర్శ

వివరాలు 2లో..



## శబరిమలలో కనులపండువగా మకరజ్యోతి దర్శనం

- అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన శబరిగిరి కొండలు
- పొన్నాంబలమేడుపై మూడుసార్లు కనిపించిన దివ్యజ్యోతి
- తిరువాభరణాల అలంకరణ తర్వాత జరిగిన ప్రత్యేక పూజలు
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో నిండిపోయిన సన్నిధానం

వివరాలు 2లో..




## హరిత ఇంధన ఉత్పత్తికి గ్రీన్‌సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

కాకినాడలో హరిత అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. గ్రీన్ అమ్మోనియాను ఎరువుల తయారీతో పాటు షిప్పింగ్ ఇంధనంగా కూడా వినియోగిస్తారు. తొలిదశలో ఏడాదికి టన్ను ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. 2030 నాటికి ఏడాదికి సుమారు 5 టన్నులకు విస్తరించనున్నారు. ఏడాదికి టన్ను గ్రీన్ హైడ్రోజన్‌ను కూడా ఉత్పత్తి చేయనున్నారు. ఈ ఏడాది నుంచే ఉత్పత్తి ప్రారంభించాల్సి ఉండగా మార్కెట్ అన్వేషణకు జాప్యం జరిగింది. జర్మనీ కంపెనీతో తాజాగా ఒప్పందం చేసుకుంది. సంస్థ ద్వారా సుమారు 1,100 మందికి వరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సాధారణంగా అమ్మోనియాను (చీఎ3) సహజ వాయువు (వీవ్ష్ఘుఅవ) ఉపయోగించి తయారు చేస్తారు. దీనివల్ల వాతావరణంలోకి కార్బన్ డయాక్సైడ్ విడుదలవుతుంది. కానీ, ఎటువంటి పర్యావరణ హాని ఉండదు. 100% పునరుత్పాదక ఇంధన వనరుల (సౌర, పవన విద్యుత్) ద్వారా తయారు చేసే అమ్మోనియాను 'గ్రీన్ అమ్మోనియా' అంటారు. గ్రీన్ అమ్మోనియా తయారీలో ప్రధానంగా రెండు దశలు ఉంటాయి. విద్యుద్విశ్లేషణ పునరుత్పాదక విద్యుత్‌ను ఉపయోగించి నీటి (ఎ2ా) నుంచి 'గ్రీన్ హైడ్రోజన్'ను వేరు చేస్తారు. హేబర్-బాష్ ప్రక్రియ గాలి నుంచి సేకరించిన నత్రజనిని పైన తయారైన గ్రీన్ హైడ్రోజన్‌తో కలిపి అధిక పీడనం వద్ద అమ్మోనియాగా మారుస్తారు.

**ముఖ్య ప్రయోజనాలు :**

పర్యావరణ హితం: దీని తయారీలో కార్బన్ ఉద్గారాలు విడుదల కావు.

ఇంధన ప్రత్యామ్నాయం: పెట్రోల్, డీజిల్‌లకు బదులుగా రైళ్లు, ఓడలు, విమానాల్లో దీనిని ఇంధనంగా వాడవచ్చు.

ఎరువుల తయారీ: వ్యవసాయ రంగంలో పర్యావరణ హితమైన ఎరువుల తయారీకి ఇది కీలకం.

హైడ్రోజన్ రవాణా: హైడ్రోజన్‌ను నేరుగా రవాణా చేయడం కష్టం, కాబట్టి దానిని అమ్మోనియా రూపంలో సులభంగా నిల్వ చేసి దూర ప్రాంతాలకు పంపవచ్చు.

ఇతర ఒప్పందాలు :

ఎగుమతి ఒప్పందాలు: జనవరి 2026లో, హైదరాబాద్‌కు చెందిన ఏఎం గ్రీన్ అమ్మోనియా సంస్థ జర్మనీకి చెందిన యూనిపర్ కంపెనీతో ఏటా 5 లక్షల టన్నుల గ్రీన్ అమ్మోనియాను ఎగుమతి చేసేందుకు భారీ ఒప్పందం కుదుర్చుకుంది.

శ్రీకాకుళం మూలపేట: మూలపేట పోర్టు సమీపంలో కూడా సుమారు రూ. 10,000 కోట్ల పెట్టుబడితో గ్రీన్ అమ్మోనియా ప్లాంటు ఏర్పాటుకు ఒప్పందాలు జరిగాయి.

జాతీయ లక్ష్యం: భారత ప్రభుత్వం 2030 నాటికి 5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి అనుగుణంగా గ్రీన్ అమ్మోనియా తయారీకి ప్రత్యేక రాయితీలు కల్పిస్తోంది.

## ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నా

అత్యంత దారుణమని మండిపడ్డారు. ఇది ప్రభుత్వ నిరంకుశ ధోరణికి స్పష్టమైన నిదర్శనమని జగన్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో స్పందిస్తూ, "జర్నలిస్టులు నేరస్తులు కాదు, ఉగ్రవాదులు అంతకన్నా కాదు. అయినా వారి పట్ల ఇంత కఠినంగా వ్యవహరించడం సరికాదు. ఇలాంటి చర్యల వల్ల వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన మానసిక వేదనకు గురవుతారు. అంతేకాకుండా, మీడియా వర్గాలలో భయాందోళనకర వాతావరణం నెలకొంటుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా ఉందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోవాలని జగన్ హితవు పలికారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించాలని, చట్టబద్ధమైన పాలనను కొనసాగించాలని, పత్రికా స్వేచ్ఛను పరిరక్షించాలని జగన్ గట్టిగా డిమాండ్ చేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని, కానీ చట్టాన్ని అమలు చేసే విధానంలో హుందాతనం, పారదర్శకత ఉండాలని సూచించారు. జర్నలిస్టుల హక్కులను కాలరాయడం ద్వారా ప్రజాస్వామ్యానికి నష్టం కలిగించవద్దని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## చంద్రబాబుకు తలనొప్పిగా సొంత మనుషులు

చంద్రబాబు నాయుడుకు ఇప్పుడు సొంత సామాజికవర్గంలోనే శత్రువులు ఎక్కువయ్యారు. ప్రత్యర్థులు చేసే విమర్శలను పెద్దగా పట్టించుకోవాల్సిన పనిలేదు. కానీ సొంత సామాజికవర్గం నేతలే చంద్రబాబు ప్రతి నిర్ణయాన్ని తప్పుపడుతుండటం ఆయనకు రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిపెడుతుందనే చెప్పాలి. ఒకరకంగా చంద్రబాబు నాయుడుకు బయట శత్రువులతో కంటే ఇంట్లో శత్రువులతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఈసారి కనిపిస్తుంది. ప్రధానంగా ఈసారి మాత్రం కమ్మ సామాజికవర్గం నేతలు మాత్రమే ఆయనను రాజకీయంగా ఇరకాటంలోకి నెడుతున్నారని చెప్పాలి. అందులో ప్రధానంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఏబీ వెంకటేశ్వరరావు, ముప్పవరపు వెంకయ్య నాయుడులు ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలు ఇబ్బందికరంగా మారాయి. వడ్డే శోభనాద్రీశ్వరరావు మాజీ టీడీపీ నేత. చంద్రబాబు మంత్రివర్గంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు రాజకీయంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితేనేం రాజధాని అమరావతి విషయంలో చంద్రబాబు నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. చంద్రబాబు వ్యతిరేక మీడియాతో పాటు సోషల్ మీడియాలో కూడా వడ్డే ఇంటర్వ్యూలతో చెలరేగిపోతున్నారు. చంద్రబాబు రాజధాని పేరిట రైతులను నిలువునా ముంచుతున్నారంటూ వడ్డే శోభనాద్రీశ్వరరావు పదే పదే వ్యాఖ్యానిస్తున్నారు. తొలిదఫా ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చిన రైతులు ఇబ్బందులను చూసైనా రెండో విడత భూ సమీకరణకు సహకరించవద్దంటూ రైతులకు వడ్డే శోభనాద్రీశ్వరరావు పిలుపు నిస్తున్నారు. పచ్చని పంటలు పండే భూములను సర్వనాశనం చేస్తున్నారని, కలల్లో చంద్రబాబు విహరిస్తున్నారని ఫైర్ అవుతున్నారు. మరో ఎయిర్ పోర్టు, మరో ఆరులేన్ల రహదారి అవసరమా? అని ప్రశ్నిస్తున్నారు. ఇక ఏబీ వెంకటేశ్వరరావు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇంటలిజెన్స్ చీఫ్ గా పనిచేశారు. తర్వాత పదవీ విరమణ చేశారు. కానీ ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద పదవి వస్తుందని ఏబీ వెంకటేశ్వరరావు భావించారు. పోలీసు కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమించారు. దానిని తీసుకునేందుకు ఏబీ వెంకటేశ్వరరావు ఇష్టపడలేదు. పైగా రాష్ట్రంలో కొత్త పార్టీ పెడతానని చెబుతున్నారు. అలాగే యాభై వేల ఎకరాలు తొలి విడత సేకరించిన భూమిని ఎవరెవరికిచ్చారో లెక్కలు చెప్పాలంటూ ఏబీ వెంకటేశ్వరరావు మీడియా ద్వారా నిలదీస్తున్నారు. ఇది కూడా చంద్రబాబుకు ఇబ్బందికరమే. ఇక మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఇటీవల మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను తప్పుపట్టేలా మాట్లాడటం కూడా బాబు సర్కార్ ను ట్రబుల్ లోకి నెట్టింది. విద్య, వైద్యం మాత్రం ఉచితంగా పేదలకు అందించాలని, మిగిలిన పథకాలను రద్దు చేయాలంటూ వెంకయ్య నాయుడు చేసిన వ్యాఖ్యలు జగన్ తో పాటు చంద్రబాబుకు కూడా తగిలినప్పటికీ ఎక్కువ డ్యామేజీ చంద్రబాబుకే నంటున్నారు. అలా ఈ ముగ్గురు చేస్తున్న వ్యాఖ్యలు చంద్రబాబుకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి

# పోర్టు, ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారుతున్నాయి

-మొదటిపేజీ తరువాయి

సంబరాలలో పాల్గొన్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళిలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తెలుగు జాతికి అతిపెద్ద పండగ సంక్రాంతి అని, ఈ పండుగ మన సంస్కృతిసంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటే సంస్కృతికి నిలయం. సంప్రదా యానికి పుట్టినిల్లు. అటువంటి సంస్కృతి సంప్రదాయం రానురానూ అంతరించి పోతున్నాయని అన్నారు.

**సాంస్కృతిక వైభవం కొనసాగిద్దాం...**

"గతంలో మనం సంక్రాంతిని చూశాం. సంక్రాంతి అంటే ధనుర్మాస ఆరంభ వేళ నుంచి నెలగంట పెట్టినప్పటి నుంచి గ్రామాలలో సందడి నెలకొని ఉంటుంది. గ్రామాలకు ఒక పండగ వాతావరణం వస్తుంది. ఇప్పుడు అందరం బిజీ అయిపోయాం. దాంతో సంప్రదాయాలకు కనుమరుగయి పోతున్నాయి. మళ్లీ మనందరి బాధ్యత పూర్వం రోజులకు రావాలి. మళ్లీ పూర్వంలానే గ్రామీణ వాతావరణం తీసుకుని రావాలి. గ్రామాలలో ఉన్నవాళ్లంతా ఐకమత్యంగా ఇటువంటి సంబరాలు చేసుకున్నప్పుడే సంస్కృతి పునరుజ్జీవం సాధ్యం. ఇవాళ చాలా సంతోషంగా ఉంది. మీ అందరి అభిమానం అందుకోవడం ఆనందంగా ఉంది. ఈ ఏడాది రైతు వృద్ధి చెందాలి..కార్మికులు సంతోషంగా ఉండాలి

**అన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. "**

**సీఎంఆర్ఎఫ్ ద్వారా విస్తృత సాయం**

"ఇవాళ కూటమి ప్రభుత్వం నేతృత్వాన భూ సమస్యలు లేకుండా చేయాలని సీఎం కంకణం కట్టుకున్నారు. దీనిని మీ చేతికి మీ భూమి కార్యక్రమాన్ని రైతులంతా ఉపయోగించు కోవాలి. మన నియోజకవర్గంలో ఆర్థికంగా వెనుకబడి వైద్యం అందక అవస్థ పడుతున్నవారికి సీఎంఆర్ఎఫ్ తరపున సాయం అందిస్తున్నాం. చరిత్రలో ఎన్నడూ లేనంతగా 265 మందికి 3 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద డబ్బులు ఇచ్చాం, కార్యకర్తలారా ! మీరు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలి. ఇందుకోసం మా ఆఫీసు లో ప్రత్యేకంగా పనిచేస్తుంది. సంతబొమ్మాళి మండలం, లక్కివలస మత్స్యకార గ్రామం ఇవాళ సీఎంఆర్ఎఫ్ కు ఏ దరఖాస్తు పెట్టినా ఆమోదం పొందుతోంది. ఇది ఒక మంచి పరిణామం. నా వరకూ వీలున్నంత ఎక్కువ మంది బాధితులకు సాయం అందించడమే ధ్యేయం. "

**ఉత్తరాంధ్రకే మణిహారం భోగాపురం ఎయిర్ పోర్ట్**

"విశాఖపట్టణానికి చిరకాలమైనటువంటి కోరిక రైల్వే జోను. గత ప్రభుత్వంలో మంజూరు చేసినా దానికి స్థలం ఇవ్వకపోవడం వల్ల జోన్ ఏర్పాటు ప్రక్రియ ఐదేళ్లపాటూ ఆగిపోయింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే జోన్ సమస్యను పరిష్కరించాం. 2025లో రైల్వే జోన్ కు శ్రీకారం చుట్టడమే కాదు ప్రారంభానికి సిద్ధంచేశాం. ఈ రోజు ఉత్తరాంధ్ర నుంచి చాలా మంది వలసలు వెళ్తున్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయాలని గూగుల్ సంస్థను ఇక్కడికి తీసుకుని వచ్చారు. విశాఖలో లక్షా యాభై వేల కోట్ల రూపాయలతో గూగుల్ పెట్టుబడి. దీని వల్ల రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయి. అలానే టీసీఎస్, కాగ్నిజెంట్ లాంటి విఖ్యాత సంస్థలను తీసుకుని వచ్చాం. మన ప్రాంతంలోనే మనం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 2025 సంవత్సరం ఉపయోగపడింది. అలానే ఉత్తరాంధ్ర కు మణిహారంగా భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం.

**కూటమి ప్రభుత్వంలో ఉత్తరాంధ్రుల కలల సాకారం...**

"ఇప్పటికే సంబంధిత పనులు పూర్తయాయి. ట్రయిల్ రన్ సక్సెస్ అయింది. 2017లో చంద్రబాబు నాయకత్వంలో 2500 కోట్ల రూపాయలతో 2500 ఎకరాల్లో భూసేకరణ చేసి భూమి పూజ చేశాం. తరువాత 2019లో గవర్నమెంట్ మారిపోయింది. దాంతో పనులు నిలిచిపోయాయి. మళ్లీ అధికారంలోకి వచ్చాక 2025లో చంద్రబాబు నాయుడు మార్గ నిర్దేశకత్వంలో యువ నాయకుడు రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకుని ఎనిమిది మాసాల ముందే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తి చేయించారు. మొన్ననే భోగాపురం ఎయిర్ పోర్టులో మొదటి విమానం ల్యాండ్ అయింది. "

**మూలపేట పోర్టు అందరికీ వరం**

"భావనపాడు పోర్టు..దీని పేరు మార్చారు. మూలపేటపోర్టుగా తీసుకుని వచ్చారు. 2025లో ప్రజల సహకారంతో 90 శాతం సీ పోర్టు పూర్తి చేయించాం. రేపటి వేళ ఏప్రిల్ లో మొదటి షిప్పు మూలపేటకు తీసుకుని వచ్చేందుకు కృషి. మూలపేట సీ పోర్టు నుంచి భోగాపురం ఎయిర్ పోర్టుకు ఆరు లైన్ల రహదారికి సంబంధించి డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా పూర్తైంది. అలానే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డుకుని 15 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టి మళ్లీ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోగలిగాం. "

**త్వరలో మరో అన్నా క్యాంటీన్ ప్రారంభం**

"2025 ఓ చారిత్రక సంవత్సరం. ఎన్నో మంచి పనులు చేశాం. ఈ ఏడాది వ్యాపారం బాగుందని సంబంధిత వర్గాలు నాతో చెప్పాయి. రైతులు బాగుండడంతో ఇదంతా సాధ్యం అయింది. అలానే రాజకీయంగా సహకరించని గ్రామాలకు సైతం అభివృద్ధి పనులు చేస్తున్నాం. 2025లో రెండు అన్నా క్యాంటీన్లకు శ్రీకారం చేశాం. కోటబొమ్మాళిలో ఇప్పటికే ఒకటి ప్రారంభం అయింది. మరొకటి మరో వారంలో టెక్కలిలో ప్రారంభం కానుంది. దీంతో టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి నాలుగు మండలాల ప్రజలకూ ఉపయోగం. మొన్నటి వరకూ నందిగాం మండలం పలాస రెవెన్యూ డివిజన్లో ఉండేది. "

**టెంపుల్ టూరిజానికి ప్రత్యేక ప్రాధాన్యం**

ముఖ్య మంత్రి సహకారం .. చొరవతో టెక్కలి నియోజకవర్గ పరిధిలో తీసుకుని వచ్చాను. 2025 ఎన్నికల హామీని నెరవేర్చాను. కోటబొమ్మాళి డిగ్రీ కళాశాలకు అనుమతులు పునరుద్ధరించేందుకు కృషి చేసి సాధించాను. నాటి కుట్రలను ఛేదించాను. రేపటి ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా కోర్సులు పెట్టాలని ఆదేశించాను. అలానే టెంపుల్ టూరిజానికి ప్రాధాన్యం ఇచ్చి రావివలస ఎండల మల్లికార్జునుడి ఆలయానికీ, కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయానికి ఎనిమిది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించాను. డిజైన్ కూడా పూర్తైంది. అతి త్వరలోనే ఆధునికీకరణ పనులు చేపట్టనున్నాం. 2026 చాలా కీలకం. రైతు భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం. గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించింది. కానీ ఇవాళ సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తూ పనిచేస్తున్నాం. ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబర్ వరకూ ఈ రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలని శపథం పూనారు. "

**తప్పుల్లేకుండా పాసు పుస్తకాలు జారీ**

"ప్రతి నెలా తొమ్మిదో తారీఖున భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి సంబంధిత సమస్యలు తీర్చాలని ప్రణాళిక సిద్ధం చేశారు. కొత్త పాసుపుస్తకాల పంపిణీ చేస్తున్నాం. అలానే వ్యక్తుల ఫొటోలతో కాకుండా రాజముద్రతో పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నాం. పాసు పుస్తకాలలో తప్పులు దిద్దే క్రమంలో భాగంగా బ్లాక్ చైన్ సిస్టమ్ ను తీసుకుని వస్తున్నాం. తద్వారా మీ ఫోన్ లోనే ఎక్కడ తప్పు జరిగిందో తెలుసుకునేందుకు వీలుగా ఓ చారిత్రక కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం దిద్దారు. రైతులు వీటిని ఉపయోగిం చుకుంటే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభ్యం అవుతుంది. "

**భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ**

"ఎందుకంటే భూమి అన్నది సెంటిమెంట్. దీనిని కేంద్రంగా చేసుకునే వివాదాలు నెలకొంటున్నాయి. గ్రామాలలో అశాంతి నెలకొంటోంది. వీటికి చెక్ పెట్టేందుకు సీఎంతో సహా అందరి మంత్రులూ దృష్టి సారిస్తున్నారు. వీటన్నింటినీ మీరు వినియోగించుకోవాలని కోరుతున్నాను. కూటమి ప్రభుత్వంలో రైతులే కాదు అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం. దీనిని మీరు గుర్తించాలి" మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్,టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీలో కోడి పందాల జోరు

-మొదటిపేజీ తరువాయి

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలో కోడి పందాలు భారీ ఎత్తున జరుగుతున్నాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, ప్రేక్షకులతో కోలాహలం నెలకొంది.

**కోడిపందేల జాతర:**

ఉమ్మడి కృష్ణాజిల్లాలో కోడిపందేలు జాతరను తలపిస్తున్నాయి. విజయవాడ శివారు ప్రాంతాల్లో గోదావరి జిల్లాలను తలద న్నేలా కోడి పందేలను నిర్వహిస్తున్నారు. రామవరప్పాడు, గుణదల, గన్నవరం, కంచికచర్లలో సినిమా సెట్‌లకు దీటుగా నిర్వాహకులు బరులను ఏర్పాటు చేశారు. వీక్షకులకు సౌకర్యవంతంగా ఉండేలా ప్రత్యేక గ్యాలరీలు, డిజిటల్ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. కేసరపల్లిలో నువ్వా-నేనా అనేలా కోడిపందేలు సాగాయి. గుడివాడ, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లోనూ హోరాహోరీగా కోడిపందేలు సాగాయి. ఇందులో కోట్లాది రూపాయలు చేతులు మారాయి. పందెంరాయుళ్ల కోసం యూపీఐ పేమెంట్, స్కానర్లు, క్యాష్ మిషన్ సదుపాయాలను ఏర్పాటు చేశారు. కోడి పందేల బరుల వద్ద ఆకర్షణీయమైన బహుమతులు పెట్టారు. వరుసగా ఐదారు పందేలు గెలిచిన వారికి బైకులను గిఫ్ట్ గా ఇస్తున్నారు. కోడిపందేల బరుల పక్కనే పెద్ద ఎత్తున గుండాట, పేకాట వంటి జూదక్రీడలను నిర్వహిస్తున్నారు. ఈ కోడిపం దేలను చూసేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా విదేశీయులు సైతం ఆసక్తి కనబరిచారు. రెండు కోళ్లు కొట్టుకోవడం తమను ఆశ్చర్యానికి గురిచేసిందనీ, ఇదొక కొత్త అనుభూతిని విదేశీయులు సంతోషం వ్యక్తం చేశారు.

**లక్షల్లో చేతులు మారుతున్న నగదు**

నందిగామ నియోజకవర్గం పెనుగంచిప్రోలు మామిడి తోటలోని ఫంక్షన్ హాల్‌లో పేకాట జోరుగా జరిగింది. నవాబుపేట, లింగాల, షేర్ మహమ్మద్ పేట గ్రామాల్లో భారీగా బరులు పెట్టి కోడిపందాలు నిర్వహించారు. బరులు వద్ద బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున అనాధికార మద్యం విక్రయాలు కొనసాగించారు. బాపట్ల జిల్లా తీర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కోడి పందేలు జరిగాయి. రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లో పందెం రాయుళ్ల కోసం నిర్వాహకులు భారీగా బరులు ఏర్పాటు చేశారు. జనాల కోలాహలం మధ్య కత్తులు కట్టి కోడిపుంజులు తలపడుతున్నాయి. ఈ ప్రక్రియలో లక్షల్లో నగదు చేతులు మారుతుండటం గమనార్హం.

మరికొన్ని చోట్ల పందెం రాయుళ్లను ఆకర్షించేందుకు నిర్వాహకులు బైక్‌లను బహుమతులుగా పెట్టారు. కంకిపాడులో భారీ స్థాయిలో కోడిపందేల బరులు ఏర్పాటు చేశారు. జబర్దస్త్ ఫేం రాకెట్ రాఘవ పందేలకు హాజరై సందడి చేశారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఏపీలో జరుగుతున్న సంబరాల్లో పాల్గొనేందుకు తెలంగాణ వాసులు మూడు నెలల ముందు నుంచే ప్రణాళిక సిద్ధం చేసుకుంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు .

**వీక్షకులకు గ్యాలరీలు ఏర్పాటు**

గోదారి జిల్లాల్లో కోడిపందేల బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, ఉండి నియోజకవర్గ పరిధిలో కోడి పందాలు, జూదం జోరుగా సాగుతున్నాయి. కోడి పందేలు వేసేందుకు పందెం రాయుళ్ళు బరులకు క్యూకట్టగా, కోడి పందేలను మించి జూద క్రీడలు జోరుగా సాగాయి. ఏలూరు జిల్లా నూజివీడు సమీపంలోని మీర్జాపురంలో మినీ స్టేడియంను తలపించేలా బరిని ఏర్పాటు చేశారు. వీక్షకులకు సౌకర్యవంతంగా ఉండేలా గ్యాలరీలను ఏర్పాటు చేశారు. అదే విధంగా నిడదవోలు నియోజకవర్గ వ్యా ప్తంగా గ్రామాల్లో భారీ స్థాయిలో కోడిపందేలు ప్రారంభ మయ్యాయి. పెద్దఎత్తున పందెం డబ్బులు చేతులు మారాయి. కోడి పందేలు చూసేవారి కోసం నిర్వాహకులు ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో భారీ టెంట్లు, విద్యుత్ వెలుగులతో భారీ ఎత్తున బరులు ఏర్పాటుచేశారు. కోడిపందాలు చూసేందుకు ప్రత్యేక రుసుముతో పాస్‌లు తీసుకువచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు బౌన్సర్లను నియమించారు. పురుషులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలను కోడిపందేలను చూడటానికి ఆసక్తి కనబరిచారు.

**రాయలసీమకు విస్తరించిన కోడిపందేలు**

కోడిపందేల సంప్రదాయం రాయలసీమకు సైతం విస్తరించిం ది. కడప జిల్లా వేంపల్లెలోని పాములూరు రహదారి సమీపంలో మొట్టమొదటి సారిగా కోడి పందేల బరిని ఏర్పాటు చేయడంతో ప్రజలు భారీ సంఖ్యలో చేరుకొని కోడి పందేలు తిలకించారు. ఎర్రగుంట్ల మండలం చిలమకూరు గ్రామ సమీపంలో కోడిపందేలు జోరుగా సాగాయి. పందెంరాయుళ్ల మధ్య లక్షల రూపాయలు చేతులు మారాయి. సంప్రదాయ ముసుగులో కోళ్లకు కత్తులు కట్టి పెద్ద ఎత్తున హింసకు పాల్పడంపై పలువురు జంతుప్రేమికులు, సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిన్నటి వరకు చట్ట వ్యతిరేక జూదాలు, కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన పోలీస్, రెవెన్యూ అధికారులు నేడు మొహం చాటేశారని విమర్శలు చేస్తున్నారు.

"ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఇంత భారీ ఎత్తున కోడి పందేలను నిర్వహించడం ఇదే మొదటి సారి. మేమంతా ఈ సంక్రాంతి పండుగను చాలా ఆనందంగా చేసుకుంటున్నాం. ఇక్కడ చిన్నపిల్లలు ఆడుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలను ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయం"-స్థానికులు

# మదనపల్లె రహదారులకు మహర్దశ తగ్గిన దూరాభారం

మదనపల్లె వాసులు తిరుపతి, రాయచోటి, అనంతపురం వెళ్లాలంటే ప్రయాణం ఒకప్పుడు నరకప్రాయంగా ఉండేది. సరైన రహదారి వ్యవస్థ లేక ప్రజలు అవస్థలు పడేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. మదనపల్లె కేంద్రంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో జాతీయ రహదారులకు మహర్దశ వచ్చింది. కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారులు అద్భుతంగా తయారయ్యాయి.

**మదనపల్లె నుంచి పీలేరుకు:**

మదనపల్లె నుంచి పీలేరుకు 55.90 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.1,577 కోట్లు ఖర్చు చేశారు. పీలేరు నుంచి తిరుపతి సమీపంలోని చెర్లోపల్లె వరకు 38.17 కిలోమీటర్ల దూరం ఉండగా 18.10 కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని రూ.360 కోట్లతో పూర్తి చేశారు. ఈ రహదారి పూర్తయినప్పటి నుంచి మదనపల్లె, పరిసర మండలాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి తిరుపతికి వెళ్లే ప్రయాణికులు, వాహనాల సంఖ్య కూడా భారీగా పెరిగింది.

**2.30 గంటల్లో తిరుపతి చేరుకునేలా:**

మదనపల్లె-తిరుపతి రహదారి ప్రారంభం కావడంతో రవాణా సౌలభ్యం పెరిగింది. గతంలో తిరుపతి వెళ్లాలంటే 3.30 గంటల సమయం పట్టేది. ఇప్పుడు 2.30 గంటల్లోనే తిరుపతికి చేరుకునేలా మారింది. సత్యసాయి జిల్లాకు సులువుగా మదనపల్లె నుంచి ములకల చెరువు రోడ్డు విస్తరణ కోసం 40.46 కిలోమీటర్లకు గాను రూ.342.91 కోట్లు కేటాయించి పనులు పూర్తి చేశారు. దీంతో మదనపల్లె నుంచి సత్యసాయి జిల్లాకు వెళ్లేందుకు రవాణా సౌలభ్యం పెరిగింది.

రాయచోటి నుంచి చాగలమర్రి ప్రాంతానికి జాతీయ రహదారి నిర్మాణానికి రూ.1,250 కోట్లతో పనులు చేపట్టారు. రాయచోటి నుంచి వేంపల్లె వరకు రూ.250 కోట్లు ఖర్చు పెట్టి రోడ్ల నిర్మాణాలు అద్భుతంగా తీర్చిదిద్దారు. దీంతో వైఎస్సార్ కడప జిల్లాకు వెళ్లే మార్గం పూర్తయింది. రాయచోటి నుంచి చిత్తూరు వెళ్లే జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. జిల్లాలోని మదనపల్లె, పీలేరు, రాయచోటి పరిధిలో రాచమార్గాలుగా మారడంతో రవాణా సౌకర్యాలు పెరగడంతో పాటు మదనపల్లెలోని హార్సిలీ హిల్స్‌కు కూడా పర్యాటకులు పెరుగుతున్నారు.

**రేపు ప్రారంభం కానున్న కాజా-గొల్లపూడి బైపాస్:**

విజయవాడ పశ్చిమ బైపాస్‌లో కాజా నుంచి గొల్లపూడి, ఏలూరు వైపు (ఒకవైపు) వెళ్లే వాహనాలను సంక్రాంతి సందర్భంగా ఈ నెల 15 (గురువారం) నుంచి అనుమతించనున్నారు. ట్రయల్ రన్ కింద ద్విచక్ర వాహనాలు, కార్లు, బస్సులు, లారీలు ఇలా అన్ని రకాల వాహనాలు బైపాస్‌లో ప్రయాణించేందుకు అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం బైపాస్‌ను ఒకసారి పరిశీలించి గురువారం నుంచి వాహనాలను అనుమతించేందుకు సిద్ధమయ్యారు. దీంతో చెన్నై, గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు కాజా టోల్‌గేట్ దాటిన తర్వాత పశ్చిమ బైపాస్‌లోకి వచ్చి గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు వెళ్లి, అక్కడ ఏలూరువైపు హైవేలోకి చేరుకొని వెళ్లిపోవచ్చు. ఇప్పటికే గొల్లపూడి నుంచి చిన్నఅవుటపల్లి మీదుగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. గురువారం కాజా వైపు నుంచి వచ్చే వాహనాలు నేరుగా ఏలూరువైపు వెళ్లొచ్చు.

**గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాల కోసం**

అలాగే గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు ఈ బైపాస్‌లో గొల్లపూడి వద్ద విజయవాడ-హైదరాబాద్ హైవేలోకి చేరుకొని హైదరాబాద్ వైపు వెళ్లిపోవచ్చు. దీంతో గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాల్లో ఏలూరు, హైదరాబాద్ వెళ్లే వాహనాలేవీ విజయవాడ నగరంలోకి రావాల్సిన అవసరం ఉండదు. అయితే ఈ పశ్చిమ బైపాస్‌లో గొల్లపూడి వైపు నుంచి వచ్చే వాహనాలకు మాత్రం ప్రస్తుతం కాజా వరకు వచ్చేందుకు అవకాశం లేదని ఎన్‌హెచ్ఏఐ అధికారులు తెలిపారు. మధ్యలో కొన్ని చోట్ల పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ఆ వాహనాలకు ప్రస్తుతం అనుమతి ఉన్నట్లే గొల్లపూడి వైపు నుంచి వచ్చేటప్పుడు కృష్ణా నది పై వంతెన, సీడ్ యాక్సెస్ రోడ్డు దాటిన తర్వాత మంగళగిరి-మందడం రోడ్డులోకి చేరుకొని సచివాలయం, హైకోర్టు వైపు వెళ్లొచ్చని తెలిపారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# ఆనంద్ విద్యా సంస్థ సేవలు అభినందనీయం-మంత్రి దుర్గేష్



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 14.** నియోజకవర్గం లోని దేవరపల్లి గ్రామ శివారులో ఉన్న బి హెచ్ ఎస్ ఆర్ అండ్ వి ఎల్ ఎం డిగ్రీ కళాశాల కు సంబంధించి ఆనంద్ విద్యాసంస్థల నూతన క్యాలెండర్ ను రాష్ట్ర మంత్రి కందులు దుర్గేష్ బుధవారం ఆవిష్కరించారు. రాజమహేంద్రవరంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పర్యటక శాఖ మంత్రి దుర్గేష్ కళాశాల ను ఉద్దేశించి మాట్లాడారు. సుమారు మూడున్నర దశాబ్దాల కిందట మెట్ట ప్రాంతంలో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసి దినదిన అభివృద్ధిలో భాగంగా వివిధ రకాల కోర్సులతో విస్తరించిందన్నారు. ఎంతోమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు ఎందరో యువకులకు ఆ విద్యాసంస్థల మంచిస్థానాన్ని కల్పించిందని కొనియాడారు. మారుమూల పల్లెల్లోని విద్యార్థులకు నాణ్యమైన ఉన్నతమైన విద్యను అందించిన ఏకైక సంస్థ ఆనంద్ విద్యాసంస్థని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు దొడ్డి గర్ల సువర్ణరాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి డివన్ కుమార్, ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం విక్రమ్, కళాశాల పాలనాధికారి డి ఆనంద ప్రసాద్, అధ్యాపకులు సరిపల్లి వెంకటేష్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# పెన్ పవర్ క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 14**: రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు కేంద్రాల నుంచి వెలువడుతున్న పెన్ పవర్ దినపత్రిక క్యాలెండర్ 2026 మాజీ ఎంపీ భరత్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ, పెన్ పవర్ దినపత్రికలో ప్రజా సమస్యలపై వార్త కథనాలు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ దామోదర్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# సంక్రాంతి పోటీలు మండలంలో అంబరాన్ని తాకాయి



**–ఆటలను ప్రారంభించిన ఎస్ఐ బి రామకృష్ణ**

**కూనవరం,పెన్ పవర్,జనవరి 14.**తెలుగువారికి ఇష్టమైన పండుగ సంక్రాంతి.మండలంలో సంక్రాంతి పర్వదినం అంబరాన్ని తాకింది. మండలంలోని పల్లె గ్రామాలలో ఎక్కడ చూసినా పిల్లలు,పెద్దలుతో ఆత్మీయ పలకరింపుతో ఆనందానికి అవధులు లేవు.మండలంలోని కూనవరం,ముల్లూరు,అభిచర్ల,చిన్నార్కూర్,పోచవరం కాలనీ గ్రామాలలో సంక్రాంతి పోటీలు అంబరాన్ని అంటాయి.ముల్లూరు గ్రామంలో సంక్రాంతి ఆటల పోటీలకు స్థానిక ఎస్ఐ బి రామకృష్ణ రిబ్బన్ కట్ చేసి ఆటలను ప్రారంభించారు.ఎస్ఐ మాట్లాడుతూ యువత ముందుచూపుతో విద్య, ఆటల్లో,చేతివృత్తి పని నైపుణ్యంతో రాణించాలని రేపటి భవిష్యత్ తరాలకు మీరు నాంది కావాలని అన్నారు.యువత మద్యానికి, మత్తు పదార్థాలకు లోను కాకుండా సన్మార్గంలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొగ్గు వెంకమ్మ,మేకల నాగేశ్వరావు, సోమక సత్యనారాయణ, సాయిబాబు,తంగల కన్నారావు, వెంకటరామయ్య,గంపల రాజు, మేకల విజయ్,చిందిరాల రవి,బర్ల రాకేష్,తుంగల సత్యనారాయణ, సోమక లక్ష్మణ్,పైద భద్రయ్య ఇందిరాల సత్యనారాయణ,శ్యామల విష్ణు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బరి తెగించిన కోడిపందాలు ,గుండాట్లు

- పనిచేయని పోలీసు హెచ్చరికలు
- ప్రజా ప్రతినిధుల అనుచరులే నిర్వాహకులు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 14:**గత వారం రోజులుగా కోడిపందాలు, గుండాట్లు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు చేసిన హెచ్చరికలు స్థానిక ప్రజాప్రతినిధుల పలుకుబడి ముందు పని చేయకపోవడంతో కోడిపందాలు, నెంబరు గుండాట్ల బరితెగించాయి. గత ప్రభుత్వాలు కన్నా ప్రస్తుత కుటమి ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధుల అండతో వారి ముఖ్య అనుసరులు , తెలుగుదేశం నాయకులు భారీ ఎత్తున కోడిపందాలు బరులను నిర్వహిస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకోస్తున్నారు. తెలుగు జాతి సంస్కృతి, సంప్రదాయాల పండుగంటూ అని గొప్పలు చెప్పుకుంటున్న సంక్రాంతి వేడుకలను ఎల్ఈడి లైట్లు, ఎల్ఈడి టీవీ తెరలతో భారీ ఎత్తున కత్తులతో కోడి పందాలు తూట్లు పొడిచారు. ఎప్పుడు లేని విధంగా రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు అనుచరులు రూరల్మండలం పరిధిలోకి వచ్చే రూరల్ వార్డు పరిధిలోకి వచ్చింది 16 వార్డు హుక్కుంపేట ఆవ భూముల్లోనూ( 100 అడుగుల రోడ్డు), తొర్రేడు, మిర్తిపాడు సమీపంలో మామిడి తోటల్లోనూ భారీ ఎత్తున బరులు ఏర్పాటు చేసి రాత్రులు సైతం ఎద్దేచ్ఛగా గుండాటలు, మద్యపాన సేవనం , పేకాటలు వంటి అసాంఘిక కార్య కలాపాలు జోరుగా బహిరంగంగా సాగుతున్నాయి. కార్లు బుల్లెట్లు కోడిపందాల విజేతలకు బహుమతులుగా ప్రకటించారు అంటే నిర్వాహకులు ఎంతటికి బరితెగించ్చారో అర్థం అవుతుందని ప్రజా సంఘాలు విమర్శిస్తున్నాయి. ప్రభుత్వ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పోలీసుల లోపాయి కారి మద్దతు తోనే కోడిపందాల నిర్వాహకులు బరి బరితెగించే సాహసం చేస్తున్నారని ప్రజా సంఘాలు విమర్శిస్తున్నాయి . రాజమహేంద్రవరం రూరల్ మండలం, కడియం, సీతానగరం మండల పరిధిలోని పలు గ్రామాలు కాతేరు, దోసకాయలపల్లి, నందరాడ, కోటి, మిర్తిపాడు , బూరుగుపూడి లలో కోడిపందాలు జరుగుతున్నాయి. కోడి పందాలు నిర్వాహకులు బహిరంగంగానే తమ వెనుక ప్రజాప్రతిని నిధులు ఉన్నారని తమకేమీ కాదని తగ్గేదే లేదని పలుకుతున్నట్లుగా తెలుస్తోంది. గత వారం రోజులుగా పోలీసులు హెచ్చరికలు నామ మాత్రమేనని, పోలీసులకు భారీగానే ముడుపులు ముట్ట చెప్పినట్లు చెప్పినట్టుగా నిర్వాహకులు బహిరంగనే బహిరంగంగానే వ్యాఖ్యానించడం వారి భరత గంపనకు నిదర్శనమని ప్రజా సంఘాలు విమర్శిస్తున్నాయి. పేదలు, సామాన్యులు మద్యపానానికి, గుండాటకు బానిసలుగా మార్చి లక్షలాది రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధనవంతులు, విద్యావంతులు కోడిపందాల్లో నామాత్రంగా పందేలు కట్టడం మినహా, వాస్తవానికి కోడిపందాల నిర్వాహకులకు వేలం పాటలు పెట్టి గుండాటల నుంచే అధిక ఆదాయం పొందుతున్నారని ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాలు విమర్శిస్తున్నాయి. గత ప్రభుత్వం కూటమి ప్రభుత్వంలోనే కోడిపందాలు బరితెగించాయని వస్తున్న విమర్శలకు ప్రభుత్వ పెద్దలు, పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

# కన్నుల పండుగగా ముగ్గుల పోటీలు



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 14.** మండలంలోని వేళ్ళ చింతల గూడెం గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం రాత్రి మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆర్ అండ్ఎం ఫౌండేషన్ చైర్మన్ ఘంటా మధు కృష్ణ, స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, గ్రామంలోని సంక్రాంతి సంబరాల కమిటీ ఆధ్వర్యంలో ఈ ముగ్గుల పోటీలను ప్రతి ఏటా నిర్వహించడం ఆనవాయితీ. ఈ పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగురంగుల రంగవల్లులు వేశారు. వారంతా ఐదుగురు కలిసి ఒక జట్టుగా ఏర్పడి ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. పోటీలో ప్రథమ స్థానం సాధించిన మహిళల జట్టుకు ఆరు గ్రాముల బంగారం, ద్వితీయ స్థానం సాధించిన జట్టుకు ఐదు గ్రాములు, తృతీయ స్థానం సాధించిన జట్టుకు మూడు గ్రాముల బంగారం బహుమతిగా నిర్వాహకులు అందించారు. ముగ్గుల పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనిపించిన వారికి ప్రోత్సాహక బహుమతులను సైతం అందజేశారు.

# యువత క్రీడలపై దృష్టి పెట్టాలి-హరిబాబు



**గోపాలపురం,పెన్ పవర్ జనవరి 14:**యువత సాంప్రదాయ క్రీడలపై దృష్టి పెట్టాలని చెరుకుమిల్లి సొసైటీ అధ్యక్షులు గద్దె హరిబాబు అన్నారు.మండలంలోని చిట్యాల గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బాబు జగజ్జీవన్ రామ్ ఫ్రెండ్స్ సర్కిల్ యూత్ ఆధ్వర్యంలో జూనియర్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు.మూడు రోజులపాటు జరిగిన ఈ పోటీలలో సుమారు 35 జట్లు పాల్గొన్నాయి.ఈ పోటీల్లో రాజానగరం కు చెందిన జట్టు ప్రథమ స్థానాన్ని చిట్యాల ద్వితీయ కొవ్వూరు తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రథమ స్థానం సాధించిన జట్టుకు సొసైటీ అధ్యక్షులు హరిబాబు 11,111 రూపాయలను అందించారు.ద్వితీయ స్థానాన్ని సాధించిన జట్టుకు టీడీపీ సీనియర్ నాయకులు కొర్లపాటి అన్నవరం 9999 రూపాయలు అందజేశారు.తృతీయ స్థానం సాధించిన జట్టుకు టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ప్రతినిధి నూతంగి దొరబాబు 7777 రూపాయలు బహుమతి రూపంలో అందజేశారు.అలాగే ఉత్తమ డిఫెండర్,అటాకర్,అల్ రౌండర్,సెట్టర్,సర్వీసర్ లకు 1555 రూపాయలు ఉత్తమ స్ట్రైకర్ కు 2222 రూపాయలు ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు.బహుమతుల ప్రధానోత్సవానికి హాజరైన టీడీపీ యువ నాయకుడు కొయ్యలమూడి చంద్రశేఖర్ క్రీడాకారులను ఉత్తేజపరుస్తూ మాట్లాడారు.

# రహదారి ప్రక్కన మృతి చెంది న వ్యక్తి.



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 14.** దొండపూడి వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మండలంలోని గుడ్డి గూడెం గ్రామం తమ బంధువుల ఇంటికి వచ్చాడని అన్నారు. గుడ్డి గూడెం, కొవ్వూరు పాడు వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన అపస్మారక స్థితిలో పడి మృతి చెంది ఉన్నారన్నారు. చుట్టుప్రక్కల వారు ఇచ్చిన సమాచారం మేరకు కుటుంబీకులకు సమాచారం అందించామన్నారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉందని అన్నారు. మృతికి ఆ కారణాలు తెలియడం కోసం విచారణ చేస్తున్నామన్నారు.

# శ్రీదేవి మహంకాళమ్మతల్లి 46వ వార్షిక జాతర మహెూత్సవాలును ప్రారంభం..



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 14.**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు తాడేపల్లిగూడెం శాసన సభ్యులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారి చేతులు మీదుగా శ్రీదేవి మహంకాళమ్మతల్లి 46వ వార్షిక జాతర మహెూత్సవాలును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈతకోట తాతాజీగారు, మాజీ శాసన సభ్యులు శ్రీ పసల కనక సుందరరావుగారు,పసల అచ్యుతంగారు, పాలూరి వెంకటేశ్వరావుగారు, శ్రీ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు, కళ్యాణం రామచంద్రరావుగారు, పసల చంటిగారు, అగర్వాల్ గారు, ,జనసేన నాయకులు వర్తనపల్లి కాశీగారు, ఆయనం బాలకృష్ణగౌడ్, తదితర పట్టణ ప్రముఖులు ఈ జాతర మహెూత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీదేవి మహంకాళమ్మతల్లి జాతర మహెూత్సవాలకు శ్రీ మావుళ్ళమ్మ తల్లి దేవస్థానం నుండి సారె (చీర,గాజులు, పసుపు , కుంకుమ,స్వీట్లు, పండ్లు తో కూడిన) ఆలయ ఈవో మరియు ప్రధాన అర్చకులు, ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో తీసుకువచ్చారు. అమ్మవారికి సమర్పించిన మావుళ్ళమ్మతల్లి సారెను పద్మనాభ వల్లభ లలితా సహస్రనామ పారాయణ కమిటి ఆధ్వర్యంలో ఊరేగింపుగా, పాలెపు బ్రదర్స్ (రమేష్ కూల్ పాయింట్) ఆధ్వర్యంలో అమ్మవారికి సమర్పించిన శివలింగం, నందీశ్వర ఆకారంలో ఉన్న లడ్డూలను మరియు అమ్మవారి ఉత్సవ విగ్రహమును బజంత్రీలతో, మేళతాళాలతో పాత ఆలయానికి తీసుకువచ్చి పూజలు నిర్వహించి అశ్వరథం మీద అమ్మవార్ని ఊరేగింపు నిర్వహించారు.ఈ ఉత్సవాల్లో భాగంగా లోకేశ్వరి కేరళా డ్రమ్స్, తేతలి వారిచే కేరళా కావిడి డ్రమ్స్ కార్యక్రమం,దీూఖ ఈవెంట్స్, హైదరాబాద్ వారి న్యూ వెరైటీ షేర్ బ్యాండ్ కార్యక్రమం, పాలమూరు వారిచే గరగల నృత్యాలు, తీన్మార్ డప్పులు తదితర నృత్యమేలాలతో సందడి చేశారు. ఈ వార్షిక జాతర మహెూత్సవాలును నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షులు, మరియు శ్రీదేవి మహంకాళమ్మతల్లి ఆలయ వ్యవస్థాపకులు శ్రీ యెగ్గిన నాగబాబుగారు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

# సంక్రాంతి సందర్భంగా ప్రారంభమైన కోడిపందాలు.



**గోపాలపురం,పెన్ పవర్ జనవరి 14:**సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంప్రదాయబద్ధ రీతిలో జరిగే జూదం,గుండాట కోడిపందాలు మొదటిరోజు జోరుగా సాగాయి.ఒకవైపు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కోడిపందాలు నిషేధించాలని ఆదేశించడం పోలీసులు పందాలను కట్టడి చేస్తామని చెప్పడం తప్ప వాస్తవానికి కోడిపందాలు నిరోధించడంలో విఫలం అయ్యారనే చెప్పవచ్చు.పండుగకు ముందు నుండి పందెగాళ్ళు పోలీసుల హెచ్చరికలను బేఖాతర్ చేస్తూ శాశ్వత ప్రాతిపదికిన బరులు తయారుచేశారు.దీంతో ఉదయం నుండి కోడిపందాల పోట్లాట మొదలయ్యింది.సాంప్రదాయ కోడిపందాలు పాటు వంటివి విచ్చలవిడిగా జరుగుతున్నాయి.మద్యం సెలయేరులై పారుతూ మొత్తం మీద కోడిపందాలు చట్టవిరుద్ధంగా జరుగుతూ లక్షలాది రూపాయలు పందెం రూపంలో చేతులు మారుతున్నాయి.గతంలో కోడిపందాల బరి ఒకటి మాత్రమే ఉండేది.ప్రస్తుతం పందెం వేసే చోట మూడు నాలుగు బరులను నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు.ఆర్థిక స్తోమత బాగా ఉన్నవారికి అన్ని హంగులతో కూడిన బరి మధ్యతరగతి వారికి మధ్యస్తంగా ఉండే బరి పేద బడుగు వర్గాల వారికి ఏ రకమైన సౌకర్యాలు లేకుండా నిలబడి చూసే విధంగా బడులను ఏర్పాటు చేశారు.అలాగే గుండాట బోర్డులు అధిక సంఖ్యలో ఉండడం విశేషం.కోడి పందెములలో పందెగాళ్లకు కావలసిన ఆహార పదార్థాలు తిను బండారాలు,త్రాగు నీరు,మద్యం వంటివి పందాల్లో అందుబాటులో ఉన్నాయి.ఇదిలా ఉంటే పందెం రాయుళ్లకు కావలసిన నగదు సైతం కమిషన్ రూపంలో ఇస్తున్నారు.ఫోన్ పే చేస్తే కమీషన్ తీసుకొని నగదు ఇచ్చే సౌకర్యం సైతం పందాల్లో ఉండడం విశేషం.౹

# పోలవరం జిల్లా డీఎంహెచ్‌వోను మర్యాదపూర్వకంగా కలిసిన ఐక్య వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 14:**పోలవరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌వో) సరిత ని మంగళవారం యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లా ఐక్య వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘ నాయకులు బి. దుర్గా రావు, రాఘవ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ప్రతి ఉద్యోగి సంక్షేమానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక బకాయిలు, పెండింగ్‌లో ఉన్న వివిధ అలవెన్సులను త్వరితగతిన విడుదల చేయించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. అలాగే యూనియన్ పరంగా ఏవైనా న్యాయసంబంధ అంశాలు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కార దిశగా చర్యలు చేపడతామని వెల్లడించారు.ఈ సందర్భంగా స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సరిత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. లాగరాయి ప్రాంతంలో గత 13 నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఫార్మసిస్ట్ జీతాలు,సీతపల్లిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ పెండింగ్ జీతాల విషయమై రాష్ట్ర స్థాయి అధికారులకు తక్షణమే నోట్స్ తయారు చేసి పంపించినట్లు తెలిపారు. ఈ సమస్యలకు అతి త్వరలోనే పరిష్కారం లభించి, ఆర్థిక బకాయిలు విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటామని మరోసారి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాఘవ, కార్యదర్శి, ట్రెజరర్ జయా , ఉపాధ్యక్షుడు బి. దుర్గా రావు, యోహన్ తదితరులు పాల్గొని డీఎంహెచ్‌వోను అభినందించారు.

# కోడి పందాలు ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జనవరి 14 ;** సంక్రాంతి పండుగ మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బుధవారం జీలుగుమిల్లిలో కోడిపందాలను ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ జీవనశైలిని ప్రతిబింబించే కోడిపందాలు వంటి సంప్రదాయ కార్యక్రమాలు కొనసాగడం ఆనందకరమని అన్నారు. గ్రామాల మధ్య స్నేహ బంధాలు బలపడేలా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము, నాయకులు సిరి శ్రీను, పద్దం వెంకటకృష్ణ, కోలా మధు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు బిజెపి సహాయం



**గంగవరం, పెన్ పవర్, జనవరి 14:**
మండలంలోని పిడతమామిడిలో ఈనెల 12న విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన అగ్ని ప్రమాద బాధితులను బుధవారం బిజెపి మండల కమిటీ అధ్యక్షురాలు నీలాలమ్మ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పరామర్శించి నిత్యవసర వస్తువులను అందజేశారు. ప్రమాదపు వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహాయం త్వరగా అదే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్టీ మోర్చా కోశాధికారి వీర వెంకట సత్యనారాయణమ్మ జిల్లా ఎస్టీ మోర్చ కార్యదర్శి వెంకటేశ్వర్లు దొర ,జిల్లా కార్యదర్శి పాపారావు దొర, మండల ఉపాధ్యక్షుడు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కొండమొదలులో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**ఆటలు--పాటల విజేతలకు బహుమతుల ప్రదానం**

**గంగవరం, పెన్ పవర్ జనవరి 14 :**గంగవరం మండలం కొత్త కొండమొదలు గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఈ నెల 12, 13 తేదీల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంప్రదాయ ఆటలు, క్రీడలు, పాటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.సంక్రాంతి సంబరాల్లో విలువిద్య, రేల పాటలు, కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, షటిల్ స్కిప్పింగ్, త్రోబాల్ తదితర ఆటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ఏజెన్సీ గిరిజన సంఘం గౌరవ అధ్యక్షుడు ఇల్లా రామిరెడ్డి మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలలో ఐక్యత, సమిష్టితనం నిండి ఉన్నాయని అన్నారు. నేటి సమాజంలో రేల పాటలు, డోలుకొయ్యల ఆటలు, గిరిజన భాషలు మరుగున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు తమ సంస్కృతి, సంప్రదాయాలు, భాష తెలియకపోవడం వల్ల సమాజంలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, విచ్చలవిడిగా వ్యాపిస్తున్న సంస్కృతి కారణంగా యువత స్థైర్యం కోల్పోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. గిరిజన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.విద్యార్థి యువజన సంఘం (ఏఐవైఎస్ఓ) జాతీయ నాయకుడు పి. సురేష్ మాట్లాడుతూ యువతను చైతన్యపరిచే విధంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సాధారణంగా ఆటలు బెట్టింగ్‌లు, ఈర్ష్యలతో ముడిపడి ఉంటాయని, కానీ ఇక్కడ అన్ని ఆటలు, పాటలు సోదరభావంతో, లింగ వివక్ష లేకుండా సమిష్టిగా నిర్వహించారని తెలిపారు. యువత మద్యం, మత్తు పానీయాలు, జూదాలకు దూరంగా ఉండాలని సూచించారు.రాష్ట్రంలో మద్యం, మత్తు పానీయాలు విచ్చలవిడిగా లభిస్తున్నాయని, చిన్నపిల్లలు కూడా మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హైస్కూల్ విద్యార్థుల బ్యాగుల్లో చాక్లెట్ రూపంలో గంజాయి లభిస్తున్న ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాల లేమితో గిరిజన యువత గంజాయి స్మగ్లింగ్‌లోకి వెళ్లి జైళ్ల పాలవుతున్నారని, విశాఖపట్నం కేంద్ర జైలులో ఖైదీల్లో 40 నుంచి 50 శాతం వరకు గిరిజనులే ఉన్నారని తెలిపారు.మద్యం, మత్తు పానీయాల వల్ల యువత, మహిళలు, చిన్నపిల్లలు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ రాక్షస సంస్కృతి నుంచి పిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత సమాజానిదేనని అన్నారు.కొండమొదలు సర్పంచ్, ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు వేట్ల విజయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాతి బుల్లబ్బాయి, జిల్లా నాయకులు వేట్ల సత్యనారాయణ, వంజం జోగరావు, పీసా కమిటీ కార్యదర్శి కోండ్ల రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మడి ముత్తమ్మ, నవయువ సమాఖ్య (ఎన్‌వైఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు కడబాల రామిరెడ్డి తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.దీనికి ముందు 12వ తేదీ ఉదయం యువతీ--యువకులు, బాలబాలికలు, గ్రామ ప్రజలంతా కలిసి భోగి మంటలు వెలిగించి, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు, భూస్వామ్య--సామ్రాజ్యవాద సంస్కృతులకు ప్రతీకలైన దిష్టిబొమ్మలను దహనం చేసి సంక్రాంతి సంబరాలకు శ్రీకారం చుట్టారు.

# సంక్రాంతి ఉత్సవాల్లో విలువిద్య, రంగోలి పోటీలు ఘనంగా బొడ్డుగూడెంలో



**చింతూరు పెన్ పవర్ జనవరి 14:**బొడ్డుగూడెం గ్రామంలో మకరసంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన విలువిద్య, రంగోలి పోటీలు ఘనంగా సాగాయి. ఈ కార్యక్రమాలకు గ్రామ ప్రజలు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు.
విలువిద్య పోటీల్లో పాల్గొన్న యువకులు తమ నైపుణ్యాన్ని అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అలాగే రంగోలి పోటీల్లో మహిళలు, బాలికలు సంక్రాంతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా రంగురంగుల ముగ్గులు వేసి అందరి ప్రశంసలు పొందారు.
ఈ పోటీల్లో మొత్తం 150 మందికి పైగా పాల్గొన్నారు. ఫలితాలలో
మొదటి బహుమతి మడివి వెంకటేష్, రెండో బహుమతి మడకం శివాజీ, మూడో బహుమతి బెల్లం కొండయ్య సాధించారు. విజేతలకు బహుమతులు అందజేసి ప్రత్యేకంగా సన్మానించారు.
ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు అతిథులుగా హాజరై విజయవంతం చేయగా, సాంప్రదాయ క్రీడలు, కళలను ప్రోత్సహించడంలో ఈ పోటీలు కీలకంగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు. పండుగను గ్రామస్థులు ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.
ఈ కార్యక్రమాన్ని కనితి శేఖర్, సరియం చైతన్య, మడివి ప్రవీణ్ ఆధ్వర్యంలో
బొడ్డుగూడెం భగత్ సింగ్ బాయ్స్ అండ్ గర్ల్స్ సభ్యులు సమర్థవంతంగా నిర్వహించారు.

# ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలి: ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 14.** ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని,ప్రతి ఇంటా సంతోషం వెల్లి విరజిల్లాలి శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోయువనేత బొలిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తోపాటు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తోపుడు బండ్ల వ్యాపారస్తులకు 8 తోపుడు బండ్లు,2 లక్షల రూపాయల విలువైన తోపుడు బళ్ళు పంపిణీ చేశారు. అనంతరం లోటస్ స్కూల్ వద్ద సంక్రాంతి సంబరాలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల సహకారం తో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని, వారికి ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ధనధాన్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, సంక్రాంతి పండగ ప్రతి ఇంట సంతోషాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో గత పండుగ వేడుకలకు ఇతర రాష్ట్రాల నుంచి, గ్రామాల నుంచి రోడ్లు పాడయిపోయి ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు.కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన మాటకు కట్టుబడి 60 శాతం రోడ్లు పూర్తి చేశామని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు.

# రాజమహేంద్రి విద్యాసంస్థల ఆధ్వర్యంలో వైభవంగా సంక్రాంతి సంబరాలు



నాటి సంక్రాంతి సంప్రదాయాలను ప్రతిబింబించిన సంబరాలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ జనవరి 14:** గత వైభవం నాటి సంక్రాంతి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిందిస్తూ నగరంలో రాజకీయ నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు సంక్రాంతి సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రాజమహేంద్రి విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కాలనీ, మున్సిపల్ పార్కులో బుధవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఆనాటి తెలుగు నాట జరిగే సంక్రాంతి పండుగను గుర్తు చేశాయి. విద్యాసంస్థల చైర్మన్ టి కే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో రంగురంగుల ముగ్గుల మధ్య భోగి మంటలు, గంగిరెద్దులు, ఎడ్ల బండ్లు, హరిదాసులు, పొట్టేలు పోటీలు, అందమైన రంగవల్లుల మధ్య పిల్లలు, మహిళలతో, ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలను నేటి తరానికి జ్ఞప్తి కి తేవడం పలువురు అభినందించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా టి కే మాట్లాడుతూ, తెలుగు జాతి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగను నేటి తరం ప్రజలు సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, గన్ని కృష్ణ , ఆకుల వీర్రాజు, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, రవి , ఫర్హాన్, మార్టిన్ లూథర్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ప్రకృతితో ముడిపడిన మహాపండుగ

**ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**





**గంగవరం/రాజవొమ్మంగి,పెన్ పవర్ ,జనవరి 14:**
సంక్రాంతి పండుగ ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమైనది కాదని, భారతీయ సంస్కృతిలో అత్యంత విశిష్టత కలిగిన మహాపండుగ అని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు.రాజవొమ్మంగి మండలం కేంద్రలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన భోగి పండుగ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంక్రాంతి ప్రకృతితో ముడిపడిన పండుగగా సూర్యుని చలనం, ఋతువుల మార్పు, పంట కోత పూర్తయ్యే కాలాన్ని ఆధారంగా చేసుకుని ప్రాచీన భారతదేశ వ్యవసాయ సంస్కృతిలో పుట్టిందని పేర్కొన్నారు. ఇది కేవలం మతపరమైన పండుగ మాత్రమే కాదని, సామాజిక జీవన విధానానికి ప్రతీక అని అన్నారు.భోగి పండుగ శుభ్రతకు చిహ్నంగా పాతదాన్ని వదిలివేసే ఆచారంతో భోగి మంటలు వేస్తారని, కనుమ పండుగలో పశువులకు గౌరవం ఇవ్వడం వంటి సంప్రదాయాలు వ్యవసాయ జీవన అవసరాల నుంచే రూపుదిద్దుకున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా సంక్రాంతి, పొంగల్, లోహ్రీ, బిహు వంటి వేర్వేరు పేర్లతో జరుపుకున్నా మూలం ఒక్కటేనని, పంటకోత అనంతర ఆనందకాలాన్ని సూచిస్తుందని వివరించారు.గ్రామీణ సామాజిక సంస్కృతిలో భాగంగా సాంస్కృతిక క్రీడలు, ముగ్గుల పోటీలు నిర్వహించడం మన సంప్రదాయమని అన్నారు. కేంద్రలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు కనుమ పండుగ రోజున ప్రథమ బహుమతి రూ.15,000, ద్వితీయ బహుమతి రూ.10,000, తృతీయ బహుమతి రూ.5,000లను తాను అందించనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ కేసిరెడ్డి శివ, టీడీపీ నాయకులు పోతల చిట్టిబాబు ఏ వెంకటరావు, చిట్టి సుబ్బారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, కేంద్ర యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసిపి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**వైద్య కళాశాలల ప్రైవేటీకరణ జీవో కాగితాలు భోగి మంటల్లో వేసి నిరసన**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ జనవరి 14:** గత వైభవం నాటి సంక్రాంతి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిందిస్తూ నగరంలో రాజకీయ నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు సంక్రాంతి సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు నాట సంక్రాంతి పండగ సందర్భంగా కనిపించే రంగురంగుల ముగ్గుల మధ్య భోగి మంటలు, గంగిరెద్దులు, ఎడ్ల బండ్లు, హరిదాసులు, అందమైన రంగవల్లుల మధ్య పిల్లలు, మహిళలతో, ఉత్సాహంగా నాయకులు సంక్రాంతి సంబరాలను నేటి తరానికి జ్ఞప్తి కి తేవడం పలువురు అభినందించారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ , రూరల్ మండలం నాయకులు, న్యాయవాది, గోందేసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ పేట జంక్షన్లో బుధవారం సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ, తెలుగు జాతి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగను ప్రజలు సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జక్కంపూడి రాజా, డాక్టర్ గూడూరి శ్రీనివాసు, గోందేసి శ్రీనివాస్ రెడ్డి, సత్యప్రియ, నక్క రాజబాబు, ముద్దాల అను, తదితరులుపాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం లో సంక్రాంతి వెలుగులు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 14:**సంక్రాంతి సందర్భంగా విద్యుత్ దీపాల కాంతులతో ధగధగ లాడుతున్న తాడేపల్లిగూడెం మెయిన్ రోడ్డు. వెల్కమ్ బోర్డు, ఐ లవ్ తాడేపల్లిగూడెం బోర్డులతో పట్టణానికి కొత్త కళ వచ్చింది. ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు కృషితో తాడేపల్లిగూడెం పట్టణం సంక్రాంతి శోభను సంతరించుకుంది. ఓవర్ బ్రిడ్జి ఫుట్ పాత్ గోడలకు, ట్రాఫిక్ డివైడర్లకు తెలుపు రంగు వేయడంతో పాటు సెంట్రల్ లైటింగ్ స్తంభాలకు విద్యుత్తు దీపాల లతలను అమర్చడంతో పట్టణంలోని మెయిన్ రోడ్డు మొత్తం సంక్రాంతి పండుగ కు సరికొత్త అందాలను ఇచ్చింది. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ విజన్ కు ప్రజలు ఎంతో సంతోషిస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# వైసిపి మాజీ ఎంపీ భరత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

★ భోగి మంటల్లో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ జీవో కాగితాలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ జనవరి 14:** గత వైభవం నాటి సంక్రాంతి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిందిస్తూ నగరంలో రాజకీయ నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు సంక్రాంతి సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు నాట సంక్రాంతి పండగ సందర్భంగా కనిపించే రంగురంగుల ముగ్గుల మధ్య భోగి మంటలు, గంగిరెద్దులు, ఎడ్ల బండ్లు, హరిదాసులు, అందమైన రంగవల్లుల మధ్య పిల్లలు, మహిళలతో, విద్యార్థిని విద్యార్థులు మహిళలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా నాయకులు సంక్రాంతి సంబరాలను నేటి తరానికి జ్ఞప్తి కి తేవడంతో పలువురు అభినందనలు తెలిపారు. మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

మాజీ ఎంపీ భరత్ ఆధ్వర్యంలో...

సాంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా మాజీ ఎంపీ భరత్ రామ్ లఫ్లోరా అపార్ట్మెంట్ వద్ద కుటుంబ సభ్యుల సమక్షంలో తెల్లవారుజామునే భోగి వేడుకలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు, వైసిపి కార్యకర్తలతో కలిసి భోగిమంటలను వెలిగించి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రభుత్వ ప్రైవేటీకరణ పత్రాలను భోగి మంటలలో వేసి ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిరసన గా వేయడం జరిగిందని భరత్ తెలిపారు. ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొత్త ఉపాధిహామి చట్టం జీవోలు భోగి మంటల్లో దగ్ధం



సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బోనంగి చిన్నయ్య పడాల్

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 14:-** జాతీయ ఉపాధి హామీ చట్టం ఎత్తివేసే కుట్రలో భాగమే చట్టం మార్పు అని, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు, బుధవారం చింతపల్లి మండలంలోని చౌడుపల్లి పంచాయితీ వాముగడ్డ గ్రామంలో ఉపాధి కూలీలతో కలిసి భోగిమంటల్లో కేంద్రం తీసుకొచ్చిన ఉపాధి హామీ నూతన చట్టశీ జీవో కాపీలను దగ్ధం చేశారు, 90% కేంద్రం వాటా ఇచ్చేది, ఇప్పుడు నూతన చట్టంలో 60 శాతమే ఇస్తామని, 40% రాష్ట్రం భరించాలని, 40% ఖర్చుపెట్టిన తర్వాతనే 60 శాతం కేంద్రం నిధులు ఇస్తామని మెలక పెట్టిందని అన్నారు,ఈ సందర్భంగా మాట్లాడిన చిన్నయపడాల్ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దు చేయాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామి చట్టం 2005 ను పునరుద్ధంచాలని సిపిఎం,వామపక్ష పార్టీల మద్దతుతో ఆధారపడిన యుపిఎ- 1 ప్రభుత్వం వామపక్ష పార్టీల ఒత్తిడి, కృషితో వచ్చిన 2005 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేయడం వలన గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు నష్టమని, పని హక్కు పోతుందని అన్నారు. ఈ పథకం అమలు వల్ల వ్యవసాయ కార్మికులకు పని గ్యారంటీ కలిగింది. కార్పొరేట్ల ఒత్తిడితోనే కొత్త చట్టం తెచ్చారని అన్నారు. కార్పొరేట్ వర్గాలు చౌక శ్రమకోసం, వేతనాలు తగ్గింపుకోసం లేబర్ కోడ్లు తెచ్చారు. అదనపు కార్మికుల కోసం గ్రామీణ ప్రాంతాల నుండి వలసలు పెంచాలంటే ఉపాధిహామీ చట్టం మార్చాలని ఒత్తిడి చేశారు. ఎక్కువమంది లేబర్ ఉంటే తక్కువ వేతనాలతో పనిచేయించుకొని ఆర్థిక లాభం పొందవచ్చున్నది కార్పొరేట్ల దురాలోచన, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదలు ఈ పథకంను నిర్వీర్యం చేస్తూ వచ్చారు. 2021లో ఈ పథకానికి, రూ. లక్షా 11 వేల కోట్లు కేటాయించగా, 2024లో 2025లో కేవలం రూ. 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. పేదలకు ఉపయోగపడే ఈ పథకానికి నిధులు కేటాయించలేదు కానీ, కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు మాత్రం లక్షలకోట్ల రూపాయలు సబ్సిడీ రూపంలో అప్పగిస్తున్నారు. మొండి బాకీల పేరుతో దాదాపు 12 లక్షల కోట్ల రూపాయలు బడా బాబుల అప్పులు రద్దు చేశారు. 3లక్షల కోట్ల పన్నులు రద్దు చేశారు. వేలకోట్లు రాయితీలిచ్చారు. నామక ధరలకు భూమి, నీరు, విద్యుత్, ఖనిజాలు కట్టబెడుతున్నారు. రైతుల వద్ద లాక్కున్న భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. కార్పోరేట్ల, పెట్టుబడిదారుల సేవలో మోడీ ప్రభుత్వం తరిస్తున్నది. పేదలకు వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నది. 2005 గ్రామీణ ఉపాధిహామీ పథకంలో కేంద్రం 90 శాతం నిధులు ఇస్తే రాష్ట్రాలు 10% భరించేవి. కానీ ఈ కొత్త చట్టంలో 60% కేంద్రం, 40% రాష్ట్రాలు భరించాలి అని చెప్పింది. అంటే ఇప్పటికే అప్పుల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి నిధులు కేటాయించలేవు. అంతేకాక రాష్ట్రాలు ఖర్చు పెట్టాక కేంద్రం నిధులిస్తుంది. ఆ విధంగా ఈ పథకాన్ని క్రమేపి ఎత్తివేసే దురుద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని వచ్చిందన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సాగిన చిరంజీవి, రామారావు పెద్దబ్బాయి సత్యవతి సత్యనారాయణ, సాగిన అచ్యుత్ మరియు గ్రామస్తులు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే బొలిశెట్టి.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 14.** అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,'ఐ లవ్ తాడేపల్లిగూడెం' కార్యక్రమ సందేశం అదేనని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో మంగళవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా పోలీస్ ఐలాండ్ సెంటర్, ఎస్వీఆర్ సర్కిల్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 'ఐ లవ్ తాడేపల్లిగూడెం 'అనే బోర్డులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

రైతులు తమ ఉత్పత్తులను తామే అమ్ముకునేందుకు రైతు బజార్, ఎస్వీఆర్ సర్కిల్లో ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిధుల కొరత ఉన్నప్పటికీ, పురపాలక సంఘం ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, సహకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఏసు బాబుకి,ఇతర సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. నల్లజర్ల నుంచి తాడేపల్లిగూడెం వచ్చే రహదారి ఆర్చి కి ప్రారంభోత్సవం చేశారు. మునిసిపల్ పారిశుధ్య సిబ్బందికి దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశి, మద్దాల మణికుమార్, పేతిన గిరి,రామ్ లక్ష్మణ్, కూటమి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదారంగనాధుల కల్యాణం




**గోపాలపురం,పెన్ పవర్ జనవరి 14 :**మండలంలోని వేళ్లచింతలగూడెం గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామలయం వద్ద సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శ్రీ గోదారంగనాధుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఆర్ ఎం ఫౌండేషన్,సంక్రాంతి సంబరాల కమిటీ,ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఉదయం స్వామి వారికి విఘ్నేశ్వర పూజ,పుణ్యాహవచనం,శ్రీ గోదారంగనాధులకు పంచామృతాభిషేకం ,మంగళస్నానాలు,చిన్నారులకు భోగిపళ్లు,శ్రీ గోదారంగనాధులకు తులసీ దళార్చన,ఎదుర్కోలోత్సవం, సాయంత్రం శ్రీ గోదారంగనాధులను,పెళ్లి కూతురు,పెళ్లి కొడుకుని చేయుట,పుష్పార్చన,కళ్యాణ మహోత్సవం,మంత్ర పుష్ప నీరాజనాలు,తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఉత్సవంలో భాగంగా శ్రీ కోదండరాముని గ్రామానికి చెందిన గన్నమని నాగ ఫణి శ్రీనివాస్ దంపతులు నూతన పట్టాభిషేక కిరీటమును సమర్పించారు. కళ్యాణాన్ని పురస్కరించుకుని గోదారంగనాధుల ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. మేళ్ల తాళాలు, మంగళ వాయిద్యాలు, బాణసంచా కాల్పులు, జంగమ దేవరపెట్టే, తప్పెడ గుళ్ళు, కోయ కుమ్ము బూరలు ప్రదర్శించే కళాకారుల నృత్యాల మధ్య స్వామి వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు..



**పాడేరు, పెన్ పవర్,జనవరి 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో గల జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో పాడేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.

సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామ మహిళలు ఉత్సాహంగా ముగ్గుల పోటీలో పాల్గొని రకరకాల ముగ్గులను అలంకరించారు.

ముగ్గుల పోటీలో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనపరిచిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గిరిజన ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ముగ్గుల పోటీలో ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులను అందజేశారు.

మహిళలు వేసిన సంక్రాంతి ముగ్గులు ఆకర్షణగా నిలిచాయి.

అనంతరం భోగి మంటలను వెలిగించి ప్రజలందరూ భోగభాగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువజన కార్యదర్శి కే సుబ్బారావు, వైస్ సర్పంచ్ బురెడ్డి రాముడు, మాజీ సర్పంచ్ పిన్నయ్య దొర, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ దక్షిణ నియోజకవర్గం 31 వార్డు: ఓంకార యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

**దాబా గార్డెన్స్ పెన్ పవర్ జనవరి 14**

సంక్రాతి సంబరాలో కమిటీవారి ఆహ్వానంతో ముఖ్య అతిధిగా 31 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తిన నవీన్ కుమార్ పాల్గొని సంక్రాతి సంబరాలు ప్రారంభించి పిల్లలకు, మహిళలకు గాలిపటాలు, చాక్లెట్స్ పంపిణీచేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగభగ మండే భోగి మంటలు ప్రజల బాధలను, కష్టాలను దహించివేసి అందరి జీవితాల్లో నూతనవెలుగులు ప్రసాదించి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ 31 వార్డు ప్రజలకు,కార్యకర్తలకు కూటమి నాయకులకు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కమిటీపెద్దలు, టీడీపీనాయకులు కో.క్లస్టర్ ఇంచార్జ్ పల్లా.నగేష్,




అర్జీ.రాజేష్,బసరమణి.రమాదేవి, రమేష్ మరియు మహిళలు, పిల్లలు పెద్దఎత్తున పాల్గొన్నారు

# సిగ్నాపల్లి రంగురాళ్ల అక్రమ తవ్వకాల క్వారీ గోతులు మూసివేత



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 14:**అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ అడవులను పరిరక్షించే దిశగా అటవీ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. గూడెం కొత్తవీధి మండలం దామనపల్లి పంచాయతీ పరిధిలోని సిగ్నాపల్లి అటవీ ప్రాంతంలో అక్రమంగా తవ్విన రంగురాళ్ల క్వారీ గోతులను చింతపల్లి డివిజన్ అటవీ శాఖ అధికారులు పూర్తిగా మూసివేశారు.పెదవలస రేంజ్ పరిధిలోని రంపుల సెక్షన్, శరభన్ పాలెం బీట్లో ఉన్న ఈ అటవీ ప్రాంతంలో అక్రమ రంగురాళ్ల తవ్వకాలు జరుగుతున్నట్లు ఇటీవల పలు పత్రికల్లో కథనాలు వెలువడటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అటవీ అధికారులు ఇసుక, సిమెంట్, కంకిరాళ్లతో క్వారీ గోతులను పూర్తిగా పూడ్చివేశారు.అటవీ సంపద పరిరక్షణే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు చింతపల్లి డివిజన్ అటవీశాఖ అధికారి వై.వి. నరసింహారావు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ తవ్వకాలకు తావులేకుండా పది మందితో కూడిన ప్రత్యేక బేస్క్యాంపు సిబ్బందిని ఏర్పాటు చేసి 24 గంటల నిఘా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. సిగ్నాపల్లి అటవీ ప్రాంతం చుట్టుపక్కల ఇప్పటికే 144 సెక్షన్ అమల్లో ఉందని, నిషేధాజ్ఞలను ఉల్లంఘించినా లేదా అక్రమ తవ్వకాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికే అక్రమ రంగురాళ్ల తవ్వకాలకు పాల్పడిన వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. సంక్రాంతి పర్వదినాన్ని ముసుగుగా చేసుకుని కొందరు అక్రమ వ్యాపారులు మళ్లీ తవ్వకాలకు పాల్పడే అవకాశం ఉందన్న అనుమానంతో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి గస్తీ మరింత పెంచినట్లు తెలిపారు. అడవుల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని, చుట్టుపక్కల ప్రాంతాల్లో రంగురాళ్ల వ్యాపారులు లేదా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.అడవులు మన్య ప్రాంత ప్రజల జీవనాధారమని, వాటి విధ్వంసం భవిష్యత్ తరాలకు తీవ్ర ముప్పుగా మారుతుందన్న ఉద్దేశంతో అటవీ శాఖ చేపడుతున్న ఈ చర్యలు ప్రజల నుంచి ప్రశంసలు పొందుతున్నాయి.

## జీకే వీధి పంచాయతీలో వీధి బల్బుల ఏర్పాటు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని జీకే వీధి పంచాయతీలో వీధి బల్బుల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి.సర్పంచ్ కొర్ర సుభద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టగా, ఉప సర్పంచ్ కొర్ర రాంబాబు ప్రతి గ్రామానికి వెళ్లి బల్బుల ఏర్పాటు పనులను పర్యవేక్షిస్తున్నారు. గ్రామాల్లో రాత్రి వేళల్లో ప్రజలకు భద్రత, సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పెన్ పవర్ క్యాలెండర్ ఆవిష్కరణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 14:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల గ్రామంలో పెన్ పవర్ పత్రికా యాజమాన్యం ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్ను వైసీపీ మండల ఉపాధ్యక్షులు రీమల బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రీమల బాలకృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీయడంలో పెన్ పవర్ పత్రిక పోషిస్తున్న పాత్ర అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో పత్రిక మరింతగా ప్రజాధరణ పొందుతూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముప్వల చిన్నబ్బాయి, జోభ స్వామినాథం తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోదా రంగనాయకుల కళ్యాణం

**గాజువాక: పెన్ పవర్ , జనవరి 14:**జీవీఎంసీ 65వ వార్డు బానోజీ తోట గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం నెలరోజులు తిరుప్పావై నిర్వహించి భోగి రోజు గోదా రంగనాయకుల కళ్యాణం ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో అత్యంత కడు రమణీయంగా వేద పండితులు శ్రీమత్ కందాడ విజయ సారధి గారు ఎంతో రమణీయంగా కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం లో పాల్గొన్న భక్తులకు గోదాదేవి కళ్యాణ ఘట్టం అంత వివరంగా తెలియజేశారు. కళ్యాణ అనంతరం స్వామి వారికి తీర్థ ప్రసాదాలు వితరణలో జరిగినది. ప్రతి సంవత్సరం ధనుర్వాసంలో గోదాదేవి కళ్యాణం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలియజేశారు. ఉత్తర ఆంధ్రాలో ఉత్తర ద్వారంలో వెలసిన దేవాలయం ఇది రెండవది. స్వామివారిని ఏడు వారాలు మూడు పులి కట్టి పూజించిన వారికి కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకాలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# భోగీ,సంక్రాంతి వేడుకల్లో వెల్లివిరిసిన గ్రామీణ సంస్కృతి

**విజయనగరంలో కనుల పండుగగా సాగిన పండుగ సంబరాలు**

**బిమిలి,పెన్ పవర్, జనవరి 14** :భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ఘనత ను చాటిచెప్పేలా విజయనగరం నగరంలో భోగీ--సంక్రాంతి పండుగ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. నగరంలోని వసంత విహార్‌లో ఉన్న ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమ న్వయకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను నివాసంలో ఈ పండుగ సంబరాలు కనుల పండుగగా సాగాయి.గ్రామీణ జీవన శైలిని ప్రతిబింబించే ఎడ్ల బండి, నాగలి, మట్టి పాత్ర లు, ధాన్య రాశులు వంటి సంప్రదాయ వస్తు వులతో ఇంటి ప్రాంగణం ప్రత్యేకంగా అలంకరిం చారు. రంగురంగుల హరివిల్లు ముగ్గులు, నోరూ రించే పిండివంటలు, చిన్నారుల కోలాటాలు వేడుకలకు మరింత ఆకర్షణగా నిలిచాయి.

గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల సందడి పండుగ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చాయి. భోగీ పండుగను పురస్కరించుకుని సంప్రదాయబద్ధంగా భోగీ మంటలు వేసి, కుటుం బ సభ్యులతో కలిసి తిలకాలు దిద్దుకుంటూ ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకు న్నారు. ఈ సందర్భంగా నివాస ప్రాంగణం సంప్ర దాయ శోభతో కళకళలాడింది.

ఈ కార్యక్రమంలో మజ్జి పుష్పాంజలి అల్లుడు నెల్లిమర్ల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ప్రదీప్ నాయు డు, కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ, కుటుంబ సభ్యులు, బంధువులు, ఆ త్మీయులు పాల్గొని



వేడుకలను మరింత ఘనంగా నిర్వహించారు.
ఈ భోగీ--సంక్రాంతి వేడుకలు భారతీయ పండు గల వెనుక దాగి ఉన్న ఐక్యత, సంప్రదాయాల గొప్పతనాన్ని మరోసారి చాటిచెప్పాయని పాల్గొన్నవారు పేర్కొన్నారు.

## జూదం మాని సంక్రాంతి సంబరాలు జరుపుకోండి....

✹ ఎస్పై వై.వైఐబశ్రీ.శ్రీతారకేశ్వరరావు....



**నాతవరం,పెన్ పవర్ (జనవరి 14):** జూదం,కోడిపందాలు మానేసి యువకులు వాలీబాల్,క్రికెట్ ఆటలవైపు మొగ్గుచూపి సంక్రాంతి సంబరాలను ఉత్సాహంగా జరుపుకోవాలని స్థానిక ఎస్పై వై.తార్గేశ్వరరావు కోరారు.బుధవారం మాధవ నగరం,దార గంగవరం, నాతవరం గ్రామాల్లో పర్యటించి యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులు చెడు మార్గం పట్టకుండా పెద్దలు సరైన సూచనలు,సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆపన్నహస్తం

✹ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, పెన్ పవర్ జనవరి 14:**ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రాష్ట్రంలోని అనేక మంది పేదల ప్రాణాలు కాపాడుతున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం కోటబొమ్మాళిలో టెక్కలి నియోజకవర్గానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు రూ.14 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన చికిత్సకు ఆర్థిక సాయం అందిస్తూ మానవతా దృక్పథంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని, వైద్యం, విద్య రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే స్పందించి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంప్రదాయ వైభవంతో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



**కోటబొమ్మాళి, పెన్ పవర్ జనవరి 14** :మండల కేంద్రం కోటబొమ్మాళిలో బుధవారం సంక్రాంతి పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో కూటమి నాయకులు కలిసి ఈ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

సంక్రాంతి పండుగ యొక్క సంప్రదాయ వైభవాన్ని చాటిచెప్పేలా, భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. భోగిమంటతో ప్రారంభమైన కార్యక్రమాలు, రంగవల్లులతో అలంకరించిన ప్రాంగణాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు, సంప్రదాయ ఆటల పోటీలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆనందోత్సాహాల మధ్య పూర్వ సంస్కృతిని స్మరింపజేస్తూ భారతీయ విలువలను చాటిచెబుతూ, రైతులకు మంచి కలగాలని ఆకాంక్షిస్తూ పుష్యలక్ష్మికి సి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూౌ పాడిపంటలకు నిలయంగా నవ్యాంధ్ర వెలుగొందాలని, రాష్ట్ర ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయం, సంస్కృతి, సౌభాగ్యానికి ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ విశిష్టతను ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు భరోసా

**శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, పెన్ పవర్ జనవరి 14:** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా పేదల జీవితాలకు ప్రభుత్వం భరోసా ఇస్తోందని శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ.3,27,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా తక్షణ ఆర్థిక సహాయం అందించడం వల్ల వారికి ఎంతో ఊరట కలుగుతోందని చెప్పారు.

సీఎంఆర్ఎఫ్ సహకారంతో అనేక మంది పేదలకు వైద్య చికిత్స సాధ్యమవుతోందని, ఇది ప్రజల పట్ల ప్రభుత్వ మానవతా దృక్పథనికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, ఎమ్మెల్యే గొండు శంకర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించిన ఏపీయూడబ్ల్యూజే గాజువాక శాఖ




**గాజువాక పెన్ పవర్,జనవరి 14:**ఏపీ యూడబ్ల్యూజే గాజువాక యూనిట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంకుభాత బౌగ్చీ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ భారతీయ సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించే గొప్ప పండుగ అని అన్నారు. జర్నలిస్టుల ఐక్యత, సమాజంలో బాధ్యతాయుత పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇటువంటి వేడుకలు పరస్పర స్నేహాన్ని, సామాజిక సమైక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోఏపీయూడబ్ల్యూజే గాజువాక యూనిట్ సభ్యులు,జర్నలిస్టులు, స్థానిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. సంక్రాంతి సంప్రదాయ కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని గాజువాక శాఖ అధ్యక్షుడు కోయిలాడ పరుశురాం , రాష్ట్ర నాయకుడు, జిల్లా అధ్యక్షుడు కే.రాము, యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం పలువురు జర్నలిస్టులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గాజువాక శాఖలో పత్రిక రంగంలో సేవలు అందిస్తున్న పలువురు సీనియర్ జర్నలిస్టులను కమిషనర్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## కశింకోట మండలంలో కోడిపందాలు, జూదంపై పోలీసుల ఉక్కుపాదం

ఐదుగురు అరెస్ట్ -- నగదు, పందెం కోళ్లు స్వాధీనం



**కశింకోట, పెన్ పవర్ జనవరి 14** :సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కశింకోట పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. బుధవారం కశింకోట ఎస్‌హెచ్‌వో స్వామినాయుడు, ఎస్పై మనోజ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించి, కోడిపందాలు మరియు జూదంపై ఉక్కుపాదం మోపారు.

ముందుగా వేదురుపర్తి గ్రామంలో ఎస్‌హెచ్‌వో స్వామినాయుడు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోడిపందాలు, జూదం వంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండి, పండుగను కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అనంతరం అందిన ముందస్తు సమాచారంతో పోలీసులు తీడ మరియు వై.తుని గ్రామ శివార్లలో మెరుపు దాడులు నిర్వహించారు. తీడ గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రెండు పందెం కోళ్లు మరియు రూ.750 నగదు స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా వై.తుని గ్రామంలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రెండు పందెం కోళ్లు మరియు రూ.650 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో స్వామినాయుడు మాట్లాడుతూ, మండల పరిధిలో ఎక్కడైనా జూదం లేదా కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ఆంధ్రా కాశ్మీర్ లంబశింగిలో వీధి లైట్ లు ఏర్పాటు



**చింతపల్లి పెన్ పవర్, జనవరి 14:** చింతపల్లి మండలం ఆంధ్రా కాశ్మీర్ లంబశింగి పంచాయతీ పర్యటన ప్రాంతంలో వీధి బల్బుల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి. వైస్సార్సీపీ నాయకులు మాజీ సర్పంచ్ కొర్ర రఘు పీసా కమిటీ కన్వీనర్ నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టగా, పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలకు వెళ్లి బల్బుల ఏర్పాటు పనులను పర్యవేక్షిస్తున్నారు. గ్రామాల్లో రాత్రి వేళల్లో ప్రజలకు భద్రత, సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా మైదాన ప్రాంతం నుండి ఇక్కడ వచ్చు పర్యాటకులకు, సంక్రాంతి పండుగ పురస్కరించుకొని స్వగ్రామం విచ్చేయు అతిధులకు వెలుగులతో నిండిపోయేలా పండుగ సందడి కనిపించేలా గ్రామ వీధుల్లో వీధి దీపాలు విరజిల్లే విధముగా చర్యలు చేపట్టారు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## భోగి వేడుకల్లో కుటుంబ సమేతంగా

**దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**



**విశాఖ,దక్షిణం, పెన్ పవర్, జనవరి 14** :జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీని వాస్ సోమవారం తమ నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ పద్ధతుల్లో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొన్న ఆయన, ప్రజలందరికీ భోగి పండుగ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లా డుతూ, భోగి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ఆనందం, ఆరోగ్యం, సమృద్ధి నిత్యం తోడుగా ఉండాలని ఆకాంక్షించారు. గత కష్టాలు దూరమై, కొత్త ఆశలు, కొత్త వెలుగులు ప్రతి కుటుంబ జీవితం లో వెలుగులు నింపాలని కోరుకున్నారు. దక్షిణ నియోజకవర్గ ప్రజలందరికీ హృదయ పూర్వక భోగి శు భాకాంక్షలు తెలియజేస్తూ, పండుగ స్ఫూర్తితో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆయన పేర్కొన్నారు.

## రైతుల కష్టానికి సంక్రాంతి పండుగ వెలుగులు నిండాలి

**సర్పంచ్ దూరియా పుష్పలత**



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 14** సంక్రాంతి పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, రైతుల కష్టానికి ఫలితంగా వచ్చే ప్రజలందరికీ పంచాయతీ సర్పంచ్ దూరియా పుష్పలత హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగగా ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉందని ఆమె అన్నారు.ఈ పర్వదినాలు ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, శాంతి, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రైతులు సుభిక్షంగా ఉండాలని, యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత ముందుకు సాగాలని కోరారు. గ్రామంలో సౌభ్రాతృత్వం, ఐక్యత మరింత బలపడాలని, పంచాయతీ అభివృద్ధి దిశగా ప్రజల సహకారం కొనసాగాలని విజ్ఞప్తిచేశారు.రానున్న రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని, గ్రామ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పంచాయతీ నిరంతరం పని చేస్తుందని సర్పంచ్ దురియా పుష్పలత తెలిపారు. సంక్రాంతి పండుగతో ప్రతి ఇంట్లో కొత్త వెలుగులు నిండాలని ఆమె ఆకాంక్షించారు.

## జీఎంఆర్‌కు సంక్రాంతి శుభాకాంక్షలు జెడ్పీ చైర్పర్సన్ చిన్న శ్రీను దంపతులు



**బిమిలి, పెన్ పవర్, జనవరి 14** :తెలుగు ప్రజల గర్వకారణమైన ప్రముఖ పారిశ్రామికవేత్త, జీఎంఆర్ గ్రూప్ సంస్థల అధినేత గ్రంధి మల్లికార్జున రావుని ఉమ్మడి విజయన గరం జిల్లా జెడ్పీ చైర్పర్సన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను మ ర్యాదపూర్వకంగా కలిశారు.గురువారం రాజాంలోని జీఎంఆర్ ఐటీ ఛాంబర్‌లో జరిగిన ఈ భేటీలో, చిన్న శ్రీను తన సతీమణి సీరమ్మ, అల్లుడు నెల్లిమర్ల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు ప్రదీప్ నాయు డు, కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సీరమ్మతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చిన్న శ్రీను జీఎంఆర్ కి దుశ్శా లువ కప్పి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశా రు. అనంతరం ఇరువురి మధ్య కొద్దిసేపు ఆత్మీ యంగా ముచ్చటించారు. రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి తదితర అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# తిండిని బట్టే నడక..



మనం రోజూ తినే వివిధ రకాల ఆహారాలలో ఉండే కేలరీలను ఖర్చు చేయడానికి ఎంతసేపు నడవాలి అనే విషయం చాలా మందికి తెలియదు. ఒక గంటకు 5 కి.మీ. వేగంతో నడిస్తే నిమిషానికి 4-7 కేలరీలు ఖర్చవుతాయి. ముఖ్యంగా రెండు సమోసాలలో ఉండే కేలరీలను కరిగించడానికి ఏకంగా 135 నిమిషాలు నడవాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మనం తీసుకునే ప్రతి ఆహారం జీర్ణం కావడానికి లేదా దానిలోని కేలరీలను కరిగించడానికి కొంత సమయం పడుతుంది. ఈ విషయంలో పోషకాహార నిపుణులు మనం తినే వివిధ రకాల ఆహారాలలో ఉండే కేలరీలను ఖర్చు చేయడానికి ఎంతసేపు నడవాలనే దాని గురించి వివరణాత్మక సమాచారాన్ని అందించారు. మీ వేగం, శరీర బరువును బట్టి.. గంటకు 5 కి.మీ. వేగంతో నడవడం వల్ల నిమిషానికి 4-7 కిలో కేలరీలు ఖర్చవుతాయి. ఉదాహరణకు.. మీరు 400 కేలరీల భోజనం తింటే, ఆ కేలరీలను బర్న్ చేయడానికి దాదాపు 60-90 నిమిషాల నడక అవసరం అవుతుంది. బియ్యం..చపాతీ.. పరోటా.. బిర్యానీ: రోజువారీ ఆహారంలో తీసుకునే ప్రధాన వంటకాలైన అన్నం, చపాతీల విషయానికి వస్తే.. అన్నంలో ఉండే కేలరీలను జీర్ణం చేసుకోవడానికి 53 నిమిషాలు నడవాలి. అదేవిధంగా మూడు చపాతీలలో ఉండే కేలరీలను బర్న్ చేయడానికి 70 నిమిషాల నడక అవసరం. ఆరోగ్యకరమైన చిరుతిండిగా భావించే రెండు గోధుమ పరాటా తింటే 70 నిమిషాలు నడవాల్సి వస్తుంది. ఇక చాలా మంది ఇష్టపడే చికెన్ బిర్యానీలో దాదాపు 420 కేలరీలు ఉంటాయి. వీటిని బర్న్ చేయడానికి సుమారు 80-90 నిమిషాల నడక అవసరం అవుతుంది. స్నాక్స్ - ఫాస్ట్ ఫుడ్స్.. సమోసా.. పూరీ.. బర్గర్: నోరూరించే స్నాక్స్, ఫాస్ట్ ఫుడ్స్ విషయంలో కేలరీల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణకు.. రెండు సమోసాలలో ఏకంగా 522 కేలరీలు ఉంటాయి. వీటిని కరిగించడానికి సుమారు 135 నిమిషాలు నడవాల్సి వస్తుంది. రుచికరమైన ఆలూ పూరీలో 444 కేలరీలు ఉంటాయి. వీటిని బర్న్ చేయడానికి 85 నిమిషాల నడక అవసరం. ఒక బర్గర్‌లో ఉండే కేలరీలను ఖర్చు చేయడానికి 75 నిమిషాలు నడవాలి. అయితే తేలికైనదిగా భావించే శాండ్‌విచ్‌లో ఉండే కేలరీలను కరిగించడానికి 53 నిమిషాలు నడవాలి. ఫ్రెంచ్ ఫ్రైస్‌లో ఉండే కేలరీలను బర్న్ చేయడానికి ఒక గంట పాటు నడవాల్సి వస్తుంది. దహీ చాట్.. నూడుల్స్: సాధారణంగా ఆరోగ్యకరమైనదిగా భావించే దహీ చాట్‌లో దాదాపు 450 కేలరీలు ఉంటాయి. వీటిని జీర్ణం చేసుకోవడానికి ఏకంగా 115 నిమిషాలు నడవాల్సి వస్తుంది. అదేవిధంగా తక్కువ సమయంలో తినే ఇన్‌స్టంట్ నూడుల్స్‌లో 400 కేలరీలు ఉంటాయి. వీటిని బర్న్ చేయడానికి 80 నిమిషాల నడక అవసరం. కాబట్టి మనం ఇష్టంగా తీసుకునే ప్రతి ఆహారంలో ఉండే కేలరీలపై అవగాహన కలిగి ఉండటం, వాటిని బర్న్ చేయడానికి సరైన మొత్తంలో వ్యాయామం చేయడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం అని నిపుణులు సూచిస్తున్నారు.

# నెల పాటు పూర్తిగా అన్నం తినడం మానేస్తే..



మనలో చాలామందికి అన్నం తినందే రోజు గడవదు. రోజుకు మూడు పూటలూ అన్నం తినే వారు ఉన్నారు. కానీ చాలా మంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అన్నం తినకుండా ఉండటానికి ప్రయత్నిస్తున్నారు. అవును.. కొంతమంది రోజుకు ఒకసారి మాత్రమే అన్నం తింటారు. మనలో చాలామందికి అన్నం తినందే రోజు గడవదు. రోజుకు మూడు పూటలూ అన్నం తినే వారు ఉన్నారు. కానీ చాలా మంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అన్నం తినకుండా ఉండటానికి ప్రయత్నిస్తున్నారు. అవును.. కొంతమంది రోజుకు ఒకసారి మాత్రమే అన్నం తింటారు. మరికొందరు అసలు అన్నమే ముట్టుకోరు. కాబట్టి ఇలా అన్నం మానేస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందా, ఇది నిజంగా ప్రయోజనకరంగా ఉంటుందా అని చాలా మందికి సందేహం రావచ్చు. మన శరీరానికి త్వరగా శక్తినిచ్చే ప్రధాన వనరులలో అన్నం ఒకటి. మీరు అకస్మాత్తుగా అన్నం తినడం మానేస్తే, మీ శరీరం ఈ మార్పుకు అలవాటు పడటానికి కొంత సమయం పడుతుంది. మొదటి కొన్ని రోజుల్లో, మీకు ఆకలి పెరగడం, బలహీనత లేదా కొద్దిగా చిరాకు అనిపించవచ్చు. అందువల్ల, అన్నం బదులుగా మిల్లెట్, బార్లీ, క్వినోవా, గుమ్మడి గింజలు వంటి ఇతర ధాన్యాలను మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిది. అన్నం కార్బోహైడ్రేట్లతో సమృద్ధిగా ఉంటుంది.

సులభంగా జీర్ణమవుతుంది. మీరు అన్నం తినడం మానేస్తే, మీ శరీరానికి తక్కువ కేలరీలు లభిస్తాయి. ఫలితంగా ఇది బరువు తగ్గడానికి దారితీస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు అన్నం తీసుకోవడం తగ్గించవచ్చు. తెల్ల బియ్యం త్వరగా జీర్ణమవుతాయి. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. మీరు ఒక నెల పాటు అన్నం తినడం మానేస్తే, మీ రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుకోవచ్చు. ఇది మధుమేహం ఉన్నవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. కొంతమందికి అన్నం తిన్న తర్వాత ఉబ్బరం లేదా మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయి. అయితే మీరు అన్నం తినడం మానేస్తే, మీకు మొదట్లో కొంత కడుపు నొప్పి లేదా మలబద్ధకం అనిపించవచ్చు. అయితే మీరు ఎక్కువ పండ్లు, కూరగాయలు, ధాన్యాలు తింటే మీ జీర్ణక్రియ త్వరగా మెరుగుపడుతుంది. బియ్యంలో విటమిన్ బి ఉంటుంది. ఇది శరీరానికి శక్తిని ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. మీరు ఎక్కువసేపు అన్నం తినకపోతే, మీకు ఈ విటమిన్ లోపం ఏర్పడవచ్చు. దీని వలన అలసట, మానసిక స్థితిలో మార్పులు సంభవించవచ్చు. మీరు అన్నం తినడం మానేస్తే, మీ శరీరానికి అవసరమైన విటమిన్ బి, ఇతర ముఖ్యమైన పోషకాలను ఇతర వనరుల నుంచి పొందవలసి ఉంటుంది. అలాగే ఆహారంలో ఆకు కూరలు, చిక్కుళ్ళు, గుడ్లు, పాలు వంటి ప్రత్యామ్నాయ ఆహారాలను చేర్చుకోవల్సి ఉంటుంది.

# లివర్‌ను కడిగిన ముత్యంలా మార్చే ఆయుర్వేద చిట్కా..





సమయం ఏదైనా అవకాశం దొరికినప్పుడల్లా చాలా మంది తినేందుకు ఆసక్తి చూపే పండ్లు.. అరటిపండ్లు. ఈ పండు కడుపు నింపుతుంది. పైగా పోషకమైనది. కానీ అరటిపండ్లతో పాటు వంటగదిలో ఉండే మరో మసాలా దినుసు కలిపి తినడం ద్వారా కాలేయ వ్యాధులను తరిమి కొట్టవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నేచర్ మ్యాగజైన్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం.. అరటిపండ్లు, మిరియాలు కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి భలేగా పనిచేస్తాయని వెల్లడించింది. దీనిని తినడం వల్ల ఆరోగ్యంగా ఉండటమే కాకుండా కొవ్వు కాలేయ సమస్యలతో బాధపడేవారికి ఇది అద్భుత సంజీవని. ఈ సమస్యలతో బాధపడేవారు క్రమం తప్పకుండా అరటిపండ్లను మిరియాలతో కలిపి తీసుకోవడం వల్ల సమస్య నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. ఫ్యాటీ లివర్ అనేది ప్రాథమికంగా నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్. మద్యం తాగని వారిలోనూ ఈ రకమైన సమస్య పెరుగుతోంది. ఇటీవల, ఢిల్లీలోని ఎయిమ్స్ నిర్వహించిన సర్వే ప్రకారం మన దేశంలో 38.6 శాతం మందికి ఈ రకమైన ఫ్యాటీ లివర్ సమస్య ఉందని తేలింది. వృద్ధులతోపాటు యువకులు కూడా ఈ సమస్యతో బాధపడుతున్నట్లు వెల్లడించింది. చాలా మందికి ఫ్యాటీ లివర్ ఉన్నట్లు నిర్ధారణ అవుతున్నట్లు వైద్యులు సైతం చెబుతున్నారు. చాలా మంది సకాలంలో ఈ వ్యాధి గుర్తించడం లేదు. అరటిపండ్లలో విటమిన్ దీ6, విటమిన్ సి, డోపమైన్ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవన్నీ కాలేయంలో పేరుకుపోయిన హానికరమైన పదార్థాలను తొలగిస్తాయి. అంతే కాదు అరటిపండ్లలోని స్టార్చ్ కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. అరటిపండ్లలోని కరిగే ఫైబర్ పెక్టిన్ పేగులలోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచుతుంది. మిరియాలతో కలిపినప్పుడు అరటిపండ్ల ఈ లక్షణాలు మూడు రెట్లు పెరుగుతాయి. మిరియాలలో పైపెరిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరంలోని అన్ని ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయానికి చేరినప్పుడు కణాలను ఉత్తేజపరుస్తుంది. కాబట్టి అరటిపండ్లతో మిరియాలను కలిపి తినడం వల్ల కాలేయంలోని ప్రతి భాగం శుభ్రం అవుతుంది. అయితే రక్తంలో చక్కెర లేదా అల్సర్ సమస్యలతో బాధపడేవారు దీనిని తినకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## ఈ వ్యక్తులకు ఉసిరి విషంతో సమానం..



ఉసిరి విటమిన్ సి అద్భుత నిలయం. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి, చర్మం, జుట్టు ఆరోగ్యానికి.. అలాగే గుండె ఆరోగ్యాన్ని కాపాడటానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే ఉసిరిలో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ.. ఇది కొంతమందికి హాని కలిగించే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తక్కువ రక్తపోటు: ఉసిరి బీపీని తగ్గిస్తుంది. ఎక్కువ బీపీ ఉన్నవారికి ఇది మంచిది. కానీ మీకు ముందే తక్కువ బీపీ ఉంటే.. లేదా బీపీ తగ్గడానికి మందులు వాడుతుంటే ఉసిరిని ఎక్కువగా తింటే బీపీ ఇంకా తగ్గిపోతుంది. అప్పుడు తల తిరగడం లేదా నీరసం రావడం జరగవచ్చు. ఖాళీ కడుపుతో: ఉసిరిలో పులుపు ఎక్కువగా ఉంటుంది. పొద్దున్నే ఖాళీ కడుపుతో ఉసిరి లేదా ఉసిరి రసం తాగితే, కడుపు సున్నితంగా ఉన్నవారికి యాసిడిటీ, గ్యాస్ లేదా గుండెల్లో మంట రావచ్చు. అందుకే ఉసిరిని ఎప్పుడూ ఏదైనా తిన్న తర్వాతే తీసుకోవాలి. షుగర్ మందులు: ఉసిరి రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. మీరు ఇప్పటికే షుగర్ కోసం మందులు వాడుతుంటే, ఉసిరిని ఎక్కువగా తింటే షుగర్ మరీ ఎక్కువగా తగ్గిపోతుంది . ఇలాంటివారు డాక్టర్‌ను అడిగి మాత్రమే ఉసిరి తినాలి. ఆపరేషన్‌కు ముందు: ఉసిరి బీపీని, షుగర్‌ను ప్రభావితం చేస్తుంది కాబట్టి ఏదైనా ఆపరేషన్ జరగడానికి ముందు ఉసిరిని తినడం ఆపేయాలి. ఆపరేషన్ సమయంలో బీపీ, షుగర్‌ను అదుపులో ఉంచడానికి ఈ జాగ్రత్త అవసరం. రక్తం త్వరగా గడ్డకట్టే సమస్య: ఉసిరి రక్తాన్ని పల్చగా చేస్తుంది. ఎవరికైతే రక్తం త్వరగా గడ్డకట్టే సమస్య ఉంటుందో, అలాంటివారు ఉసిరిని ఎక్కువగా తింటే, గాయమైనప్పుడు రక్తం కారడం ఎక్కువ కావచ్చు.

## స్లిమ్‌గా మార్చే సూపర్‌ఫుడ్స్..

ఈ మధ్య కాలంలో చాలా మంది స్లిమ్‌గా, అందంగా కనిపించాలని ఆరోగ్యంపై శ్రద్ధ



పెడుతున్నారు. బరువు తగ్గేందుకు జిమ్‌కు వెళ్లడం డైట్స్ ఫాలో అవ్వడం చేస్తున్నారు. మరికొందరూ హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతూ బరువు తగ్గేందుకు రకరకాల ట్రీట్‌మెంట్స్ తీసుకుంటున్నారు. కానీ చాలా మంది వీటి నుంచి పూర్తి పరిష్కారం పొందలేకపోతున్నారు. అయితే మన ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా మీరు సులభంగా బరువుతగ్గవచని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాలీఫ్లవర్: బరువు తగ్గాలనుకునే వారికి కాలీఫ్లవర్ ఒక అద్భుతమైన ఆహారం. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. అందువల్ల, దీనిని అన్నానికి బదులుగా తినవచ్చు. 100 గ్రాముల కాలీఫ్లవర్‌లో దాదాపు 25 గ్రాముల కేలరీలు ఉంటాయి. దీన్ని మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీరు త్వరగా బరువు తగ్గేందుకు ఇది తోడ్పడుతుంది.

ఆపిల్స్: ఆపిల్స్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. 100 గ్రాముల ఆపిల్ లో దాదాపు 52 గ్రాముల కేలరీలు ఉంటాయి. అందువల్ల, ఇది ఆకలిని నియంత్రిస్తుంది అలాగే రోజంతా మీకు అవసరమైన శక్తిని అందిస్తుంది. పనీర్: పనీర్‌ను సోయా పాలతో తయారు చేస్తారు. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ముఖ్యంగా కొవ్వు, కాల్షియం, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల టోఫులో దాదాపు 76 గ్రాముల కేలరీలు ఉంటాయి. ఇది కూడా మీ ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. డ్రై ఫ్రూట్స్: బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, పిస్తా, బ్రెజిల్ నట్స్ , వేరుశెనగ వంటి గింజలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. డ్రై ఫ్రూట్స్‌లో అసంతృప్త కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల గింజల్లో దాదాపు 550-600 కేలరీలు ఉంటాయి. అందువల్ల, బరువు తగ్గాలనుకునే వారికి అవి తగినంత పోషకాలు , శక్తిని అందిస్తాయి. బీన్స్, పప్పులు: బీన్స్ ,పప్పులు ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాలు. వీటిలో ముఖ్యంగా ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. 100 గ్రాముల బీన్స్, పప్పులు దాదాపు 333 కేలరీలు కలిగి ఉంటాయి. ఇవి ఆరోగ్యంతో పాటు అవసరమైన మేర బరువు తగ్గడానికి ఉపయోగపడుతాయి.

## వీటిని తిన్నారంటే ఎముకలు నుజ్జు కావడం ఖాయం!

కాల్షియం.. ఒంట్లో ఎముకలు, దంతాలను బలంగా ఉంచడమే కాకుండా రక్తపోటు, కండరాల నియంత్రణ, కణాల పనితీరును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. అయితే ఎముకలను బలహీనపరిచే కొన్ని ఆహారాలు ఉన్నాయి. కాల్షియం శరీరానికి చాలా ముఖ్యమైన ఖనిజం. ఇది ఒంట్లో ఎముకలు, దంతాలను బలంగా ఉంచడమే కాకుండా రక్తపోటు, కండరాల నియంత్రణ, కణాల పనితీరును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. అయితే ఎముకలను బలహీనపరిచే కొన్ని ఆహారాలు ఉన్నాయి. ముఖ్యంగా శీతల పానీయాలను నేటి కాలంలో చిన్నా పెద్దా అందరూ ఇష్టపడతారు. అయితే ఇవి తాగడం వల్ల ఒంట్లో కాల్షియం లోపానికి కారణమవుతాయి. ఈ పానీయాలలో ఫాస్పోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం శోషణను నిరోధిస్తుంది. దీని కారణంగా ఎముకలు క్రమంగా బలహీనపడతాయి. కాబట్టి శీతల పానీయాలు తాగడం తగ్గించాలి. ఎర్ర మాంసం (మేక మటన్), ప్రాసెస్ చేసిన మాంసం (ఉదా. సాసేజ్, బేకన్, హాట్ డాగ్స్) తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ సమస్యలు వస్తాయి. ఇది ఎముకలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఈ పదార్థం శరీరంలో కాల్షియం శోషణను ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా ఎముకల ఆరోగ్యం క్షీణిస్తుంది.కేకులు, క్యాండీలు, కుకీలు వంటి తీపి, ప్రాసెస్ చేసిన బేకరీ ఆహారాల్లో శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి కాల్షియం శోషణకు ఆటంకం కలిగిస్తాయి. ఈ ఆహారాలు శరీరంలో మంటను కలిగిస్తాయి. అవి ఎముకలను బలహీనపరుస్తాయి. అందుకే తీపి ఆహారాలకు దూరంగా ఉండాలి. టీలో కెఫిన్ ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం శోషణను తగ్గిస్తుంది. మీరు ఎక్కువగా టీ తాగితే మీ ఎముకల ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. టీ లేదా కాఫీ అధికంగా తీసుకోవడం వల్ల ఎముకల నుంచి కాల్షియం తగ్గుతుంది. ఇది ఎముకలను బలహీనపరుస్తుంది. కాబట్టి టీ, కాఫీ తాగడం తగ్గించి, నీళ్లు, ఇతర కాల్షియం అధికంగా ఉండే పానీయాలు తీసుకోవాలి.ఆల్కహాల్ తాగడం వల్ల ఎముకలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆల్కహాల్ శరీరంలో కాల్షియం శోషణను తగ్గిస్తుంది. ఇది మీ ఎముకలను బలహీనపరుస్తుంది. ఇది పెళుసు ఎముకలకు కారణమవుతుంది. ఎముక పగుళ్ల రేటు పెరుగుతుంది. మీకు బలమైన ఎముకలు కావాలంటే మద్యం సేవించడం వెంటనే మానేయాలి. సమోసాలు, వేయించిన చికెన్, బజ్జీ వంటి నూనె పదార్థాలు రుచికి భలేగా ఉంటాయి. వీటిల్లోని కొవ్వు , అసమతుల్య కొవ్వులు శరీరంలో వాపుకు కారణమవుతాయి. దీనివల్ల శరీరంలో కాల్షియం శోషణ తగ్గుతుంది. ఎముకలు బలహీనపడతాయి. ఈ ఆహారాల వినియోగాన్ని కనిష్టంగా తగ్గించాలి. బదులుగా తేలికపాటి ఆహారం తీసుకోవాలి. తద్వారా మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# పాక్ పేసర్ సంచలన బౌలింగ్.. చివరి ఓవర్‌లో 6 పరుగులు డిఫెండ్ చేశాడు..







**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్ క్రికెటర్లు ప్రస్తుహం బిగ్ బాష్ లీగ్ లో ఆడుతూ బిజీగా ఉన్నారు. టీ20 వరల్డ్ కప్ ముందు ప్రాక్టీస్ గా బిగ్ బాష్ లీగ్ ఆడి ఫామ్ లోకి రావాలని భావిస్తున్నారు. అయితే టోర్నమెంట్ లో పాక్ ప్లేయర్స్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నారు. బాబర్, రిజ్వాన్ లాంటి స్టార్ క్రికెటర్లు ఘోరంగా విఫలమవుతున్నారు. ఇదిలా ఉంటే పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ జమాన్ ఖాన్ మాత్రం అద్భుతంగా రాణించి మ్యాచ్ గెలుపుకు కారణమయ్యాడు. చివరి ఓవర్ లో ప్రత్యర్థి జట్టు 6 పరుగులు చేయాల్సి ఉండగా.. కేవలం రెండు పరుగులు మాత్రమే ఇచ్చి 3 పరుగుల తేడాతో విజయాన్ని అందించాడు.

బుధవారం (జనవరి 12) హొబర్ట్ హరికేన్స్, బ్రిస్బేన్ హీట్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన బ్రిస్బేన్ హీట్ నిర్ణీత 20 ఓవర్లలో 160 పరుగులు చేసింది. 161 పరుగుల టార్గెట్ లో హొబర్ట్ హరికేన్స్ 19 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసింది. దీంతో విజయానికి చివరి ఆరు బంతుల్లో ఆరు పరుగులు చేయాలి. ఇన్నింగ్స్ చివరి ఓవర్ బంతి తీసుకున్న జమాన్ ఖాన్ తన పదునైన యార్కర్లతో తొలి నాలుగు బంతులకు కేవలం ఒక పరుగు మాత్రమే ఇచ్చాడు. ఐదో బంతికి వికెట్ తీయడంతో చివరి బంతికి 5 పరుగులు చేయాల్సిన వచ్చింది. చివరి బంతికి ఒక పరుగు రావడంతో 3 పరుగుల తేడాతో బ్రిస్బేన్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన బ్రిస్బేన్ హీట్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 160 పరుగులు చేసింది.

నాథన్ మెక్‌స్వీనీ 32 బంతుల్లో 49 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. మాట్ రెన్షా 37 పరుగులతో రాణించాడు. హొబర్ట్ బౌలర్లలో రిలే మెరెడిత్ మూడు వికెట్లు పడగొట్టాడు. రిషద్ హుస్సేన్, నాథన్ ఎల్లిస్ తలో రెండు వికెట్లు తీసుకున్నారు. 161 పరుగుల లక్ష్య ఛేదనలో హొబర్ట్ హరికేన్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసి ఓడిపోయింది. బ్యూ వెబ్‌స్టర్(51) బెన్ మెక్‌డెర్మాట్ (59) హాఫ్ సెంచరీలు చేసినా ఫలితం లేకుండా పోయింది.

# ఒంటరి పోరాటంతో వీరోచిత సెంచరీ.. టీమిండియా దిగ్గజాన్ని వెనక్కి నెట్టిన రాహుల్






**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ జట్టుకు మరోసారి ఆపద్బాంధవుడి పాత్ర పోషించాడు. జట్టు మొత్తం విఫలమైన వేళ ఒంటరి పోరాటం చేసి భారీ స్కోర్ అందించాడు. వీరోచిత సెంచరీతో టీమిండియాను ఆదుకున్నాడు. బుధవారం (జనవరి 14) రాజ్ కోట్ వేదికగా నిరంజన్ షా స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్ లో కేఎల్ రాహుల్ 92 బంతుల్లోనే 112 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కేఎల్ ఇన్నింగ్స్ లో 11 ఫోర్లు, ఒక సిక్సర్ ఉన్నాయి. ఈ సెంచరీతో రాహుల్ టీమిండియా దిగ్గజ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ రికార్డ్ ను బ్రేక్ చేశాడు. రాహుల్ వన్డే కెరీర్ లో ఇది 8వ సెంచరీ. మిడిల్ ఆర్డర్ లో ఆడుతూ కేవలం 93 మ్యాచ్ ల్లోనే 8 సెంచరీలు పూర్తి చేయడం విశేషం. టీమిండియా మాజీ కెప్టెన్ అజారుద్దీన్ 7 సెంచరీలు చేయగా.. తాజా సెంచరీతో రాహుల్ ఈ దిగ్గజ క్రికెటర్ ను వెనక్కి నెట్టాడు. శ్రేయాస్ అయ్యర్ తర్వాత క్రీజ్ లోకి వచ్చిన రాహుల్..జట్టును ఆదుకునే బాధ్యత తీసుకున్నాడు. జడేజాతో కలిసి 73 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఆ తర్వాత నితీష్ కుమార్ రెడ్డితో రాహుల్ మరో భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును ముందుకు తీసుకెళ్లాడు. ఒక వైపు వికెట్లు పడినా మరో ఎండ్ లో రాహుల్ ఒంటరి పోరాటం చేస్తూ జట్టు స్కోర్ ను 284 పరుగులకు చేర్చాడు.

**రాహుల్ సెంచరీతో ఇండియా భారీ స్కోర్:**

బుధవారం (జనవరి 14) రాజ్ కోట్ వేదికగా నిరంజన్ షా స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్ లో కేఎల్ రాహుల్ సెంచరీతో ఒంటరి పోరాటం చేసి టీమిండియాకు డీసెంట్ టోటల్ అందించాడు. రాహుల్ తో పాటు గిల్ (56) హాఫ్ సెంచరీతో రాణించడంతో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది. రాహుల్ 112 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. న్యూజిలాండ్ బౌలర్లలో క్రిస్టియన్ క్లార్క్ మూడు వికెట్లు పడగొట్టాడు. జేడెన్ లెన్నాక్స్, కైల్ జామిసన్, జకారీ ఫౌల్క్స్, మైఖేల్ బ్రేస్‌వెల్ తలో వికెట్ తీసుకున్నారు.

# ఇండియా, న్యూజిలాండ్ వన్డేకు బంగ్లాదేశ్ అంపైర్.. బీసీసీఐ, బీసీబీ ఒప్పుకున్నాయా..






**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, బంగ్లాదేశ్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. దేశాలతో పాటు క్రికెట్ లో కూడా ఇండియా, బంగ్లాదేశ్ జట్ల మధ్య మాటల యుద్ధం జరుగుతుంది. బంగ్లా క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహమాన్ ను ఐపీఎల్ 2026 నుంచి తొలగించిన తర్వాత బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్ కప్ లో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు ఆడేందుకు సిద్ధంగా లేమని గట్టిగా చెబుతుంది. ఐసీసీ బంగ్లా క్రికెట్ బోర్డును ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నా ఆ దేశ క్రికెట్ మాత్రం ఖరాఖండిగా ఆడేది లేదని గట్టిగా చెప్పుకొస్తుంది. ఇలాంటి సమయంలో ఊహించని సంఘటన ఒకటి చోటు చేసుకుంది.

ఇండియా, న్యూజిలాండ్ జట్ల మాదే ప్రస్తుతం రెండో వన్డే జరుగుతుంది. బుధవారం (జనవరి 14) రాజ్ కోట్ వేదికగా నిరంజన్ షా స్టేడియంలో ప్రారంభమైన ఈ మ్యాచ్ లో ఆన్ ఫీల్డ్ అంపైర్ బంగ్లాదేశ్ కావడం చర్చనీయాంశంగా మారింది. బంగ్లాదేశ్‌కు చెందిన అంపైర్ షర్ఫుద్దౌలా ఇబ్నే షాహిద్ సైకత్ ప్రస్తుతం ఇండియాలోనే ఉన్నారు. తొలి వన్డేకు కూడా షర్ఫుద్దౌలా ఇబ్నే షాహిద్ ఆన్ ఫీల్డ్ అంపైర్ గా ఉండడం విశేషం. ప్రస్తుతం జరుగుతున్న రెండో వన్డేలో కూడా కూడా ఆయన అంపైరింగ్ బాధ్యతలను స్వీకరించారు. అంతర్జాతీయ మ్యాచ్ జరిగేటప్పుడు అధికారులను ఐసీసీ నియమిస్తుంది. బీసీసీఐ గానీ దీజదీ ప్రమేయం ఉండదు.

ఐసీసీ నియమించడంతో రెండు జట్లు బోర్డులు ఎలాంటి నిర్ణయం తీసుకోవడానికి వీలు లేదు. దీంతో షర్ఫుద్దౌలా ఇబ్నే తన అంపైరింగ్ బాధ్యతలను కొనసాగిస్తున్నాడు. ఇబ్నే షాహిద్ సైకత్ మార్చి 2024 నుండి ఐసీసీ ఎలైట్ ప్యానెల్ అంపైర్‌గా ఉన్నారు. ఇప్పటివరకు ఈ బంగ్లాదేశ్ అంపైర్ 32 టెస్టులు, 119 వన్డేలు, 75 టీ20 మ్యాచ్ లకు అంపైరింగ్ చేశాడు. అంతేకాదు ప్రస్తుతం దీజదీ అంపైర్ విద్యా విభాగానికి అధిపతిగా ఉన్నాడు. ఈ బంగ్లా అంపైర్ భారత్ వేదికగా జరగబోయే టీ20 వరల్డ్ కప్ లో కూడా అంపైర్ గా చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**రాహుల్ సెంచరీతో ఇండియా భారీ స్కోర్:**

ఈ మ్యాచ్ విషయానికి వస్తే బుధవారం (జనవరి 14) రాజ్ కోట్ వేదికగా నిరంజన్ షా స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్ లో కేఎల్ రాహుల్ సెంచరీతో ఒంటరి పోరాటం చేసి టీమిండియాకు డీసెంట్ టోటల్ అందించాడు. రాహుల్ తో పాటు గిల్ (56) హాఫ్ సెంచరీతో రాణించడంతో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది. రాహుల్ 112 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. న్యూజిలాండ్ బౌలర్లలో క్రిస్టియన్ క్లార్క్ మూడు వికెట్లు పడగొట్టాడు. జేడెన్ లెన్నాక్స్, కైల్ జామిసన్, జకారీ ఫౌల్క్స్, మైఖేల్ బ్రేస్‌వెల్ తలో వికెట్ తీసుకున్నారు.

# బన్నీ 22 రెండు భాగాలు ఇదే సాక్ష్యం!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 22వ చిత్రం అట్లీ దర్శకత్వంలో భారీ కాన్వాస్ పై తెరకకెక్కుతోన్న సంగతి తెలిసిందే. బన్నీని ఏకంగా పాన్ వరల్డ్ మార్కెట్ కి కనెక్ట్ చేసే కంటెంట్ లో బన్నీని అట్లీ తీర్చిదిద్దుతున్నాడు. టెక్నికల్ కాన్సెప్ట్ తో తెరకెక్కుతోన్న చిత్రమిది. బన్నీ లుక్ టెస్ట్ కు సంబంధించి అట్లీ అంతర్జాతీయ స్టూడియోల్లోనే పని చేసాడు. ఇందులో బన్నీ మూడు పాత్రలు పోషిస్తున్నాడు. ఆ మూడు పాత్రలకు ముగ్గురు హీరోయిన్లు ఎంపికయ్యారు. మెయిన్ లీడ్ లో దీపికా పదుకొణే నటిస్తోంది. ఇదంతా తెలిసిన సమాచారమే. అయితే ఈ సినిమాను రెండు భాగాలుగా రిలీజ్ చేస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది.

కానీ అందులో వాస్తవాలు తెలియదు. నెట్టింట జరిగే ప్రచారం ఏది నిజం కాదు. మేకర్స్ అధికారికంగా వెల్లడించే వరకూ నమ్మే పరిస్థితి లేదు. అయితే వికీపీడియా సమాచారం కొంత వరకూ వాస్తవంగా చెప్పొచ్చు.



తాజాగా వికీపీడియాలో ఈ చిత్రాన్ని రెండు భాగాలు రిలీజ్ చేస్తున్నట్లు అప్ డేట్ అయింది. అంతకు ముందు అదే వికీలో 2028లో చిత్రం రిలీజ్ అవుతున్నట్లు షో అయింది. ఇప్పుడా స్థానంలో రెండు భాగాలు కనిపించడం ఆసక్తికరం. అయితే ఈ రెండింటికి ఓ రిలేషన్ కనెక్ట్ అవుతుంది. మొదటి భాగాన్ని ఈ ఏడాది ముగింపు లేదా? వచ్చే ఏడాది ఆరంభంలో రిలీజ్ చేసే అవకాశం ఉండొచ్చు.

అది బన్నీ 22 టైటిల్ తో రిలీజ్ అవుతుంది. రెండవ భాగం 23వ టైటిల్ తో 2028లో రిలీజ్ అవుతుంది? అన్న కోణంలో వికీపీడియాలో అలా అప్ డేట్ అయిందా? అన్న సందేహం చాలా మందిలో వ్యక్తమవుతుంది. ఏది ఏమైనా ఇప్పటికీ ఈ సినిమా రెండు భాగాలగా నెట్టింట ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే బన్నీ పాన్ ఇండియా మార్కెట్ ని దృష్టిలో పెట్టుకుని అట్లీ ఇలా ప్లాన్ చేస్తూ ఉండొచ్చు. అలాగే తాను రాసిన కథ కూడా ఒకే భాగం లో చెప్ప కథ కాకపోవడంతో రెండు భాగాలుగా రిలీజ్ ఛాన్స్ తీసుకుని ఉండొచ్చు. కారణం ఏదైనా? బన్నీ -పుష్ప 2- తో ఏకంగా 1800 కోట్ల వసూళ్లను సాధించడం అన్నది మేకర్స్ లో చాలా రకాల మార్పులకు దారి తీస్తోంది అన్నది కాదనలేని నిజం.

ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో జరుగుతోంది. షూట్ మొదలైన నాటి నుంచి ముంబైలోనే చిత్రీకరణ జరుగుతోంది. అక్కడ స్టూడియోలకే అట్లీ ప్రాధాన్యత ఇచ్చి పని చేస్తున్నాడు. బన్నీ సొంత పరిశ్రమైన టాలీవుడ్ లో...అట్లీ పుట్టిన గడ్డ అయిన చెన్నైలో ఒక్క షెడ్యూల్ అయినా చేస్తాడా? అన్నది చూడాలి. ఈ చిత్రాన్ని 600 కోట్ల బడ్జెట్ తో సన్ పిక్చర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.

## ఈషా రెబ్బా యొక్క పింక్ పర్ఫెక్షన్: టైమ్‌లెస్ చీర సొగసు



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com